Cp03F128

శ్రీరస్తు

కవిజనాశ్రయము

వేములవాడ భీమనచందముగా వ్యవహృతము.

మల్లియరేచనకృతము

4.8271
125

చెన్నపురి:

వల్లి రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచే ప్రకటితము.

Rights Reserved.]

[Price Re. 1-0-0

CI

పద్యకావ్యములు

			ప్రతి 1-కి రూ.
అన్యవాదకోలాహలము, లఘుటీక		...	0
అధ్యాత్మరామాయణము, పద్యకావ్యము		...	2
అనిరుద్ధచరిత్రము		...	0
అంబరీషోపాఖ్యానము, సటీక		...	0
ఆంధ్రభారతము, పద్యకావ్యము:—			
ఆది సభాపర్వములు	,,	...	4
ఆరణ్యపర్వము	,,	...	4
విరాటోద్యోగపర్వములు	,,	...	4
భీష్మద్రోణపర్వములు	,,	...	4
కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు	,,	...	4
శాంతిపర్వము	,,	...	4
ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల,			
మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు			4
ఆదిపంచకము, ఒకటేసంపుటము		...	11
యంద్ధపంచకము, స్త్రీపర్వము		...	7
శాంతిసప్తకము		...	7
ఆదిపర్వము, పద్యకావ్యము, పెద్దచ్చు		...	1
ఆంధ్రశ్రీమద్రామాయణము—శ్రీజనమంచి శేషాద్రిశర్మ			
గారిది 3 సంపుటములు		...	15
ఆంధ్రీభాగవతము, పద్యకావ్యము, 2 సంపుటములు		...	15
ఉత్తరరామాయణము, చక్కనిముద్రు		...	6
ఉత్తరహరివంశము		...	3
కాశీఖండము		...	3
కుమారసంభవము, నన్నెచోడకృతము		...	5
ఆంధ్రీభారతవిమర్శనము, మల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారిది			0
చాటుపద్యమణిమంజరి, ప్రథమభాగము		...	1
చిత్రభారతము, చరిగొండ ధర్మనగారిది		...	1

C903F128

శ్రీరస్తు

కవిజనాశ్రయము

వేములవాడ భీమనచందముగా వ్యవహృతము.

మల్లియరేచనకృతము



చెన్నపురిః

వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్‌సన్స్ వారిచే

ప్రకటితము

1950.

All Rights Reserved

Rs. 1—0—0

PRINTED BY

V. VENKATESWARA SASTRULU

of V. RAMASWAMY SASTRULU & SONS

AT THE VAVILLA PRESS

Madras.—1950

ప్రకాశకవిజ్ఞప్తి

ఈగ్రంథవిజనాశ్రయమును ఆంధ్రసాహిత్యపరిషత్తువారు 1917 సం॥ లో ప్రకటింపకపూర్వమే నేను దీనికిసరియగు ప్రతి ప్రాయించి తెప్పించితిని. అది నేపాలు మహరాసు ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారమున 1230 అనుసంఖ్యతో నున్నది. ఇంతేగాక దీనిని బ్రౌనుగారు, క్రీ॥ శ॥ 1829లో ఆంగ్లేయ భాషలోనికి మూడధికారముల వఱకు భాషాంతరీకరించినారు. ఆప్రతితోను మఱికొన్నిటితోడను సరిచూచి అప్పటికే మా ప్రతిసిద్ధము చేసియుంటిమి. ఇంతటిలో సాహిత్యపరిషత్తువారు ప్రకటించుటచేత మేము తాత్కాలికముగ నా ముద్రణము నాపివేసితిని. ఈతరువాత ఛందోవ్యాకరణగ్రంథములను తిరిగి ముద్రించుటకు తలపెట్టి ఛందోగ్రంథములలో మొదటినియగు దీనితోప్రారంభింప నెంచితిమి. సాహిత్యపరిషత్తువారు దీనిని తిరిగి ముద్రించెదరేమో అని చాలకాలము నిరీక్షించితిని కాని ముద్రితము కాలేదు. ఇది ప్రాచ్యవిద్యాపరీక్షలకు పఠనీయ గ్రంథమగుటచేత చాలమంది ఈగ్రంథముకొఱకు నాపేర వ్రాయుచు వచ్చిరి.

ఇంతేగాక ఈగ్రంథము పరిషత్తువారు వేములవాడ భీమకవి రచితముగ ముద్రించినారు. మేము వ్రాయించిన ప్రతిలో స్పష్టముగనిది మల్లియరేచనకృతమని యున్నది. మఱియు వసేపవ్యకు లనవసరముగ నంసు చేర్పంబడియున్నని.

ఆ పద్యములన్నియు ప్రత్యేకముగఁ జూపుచు గ్రంథవిస్తరము చేయుటకన్న సరియగు మాతృకతో ముద్రించిన నది పండితులకు విద్యార్థులకు నుపయోగకరముగ నుండునని యెంచి యీ గ్రంథమును ముద్రించి ప్రకటించినాను. క్రమముగ తక్కిన అముద్రితచందోగ్రంథములను గూడ ప్రకటించుచున్నాను.

చెన్నపట్టణము.
1950

ఇట్లు,
వావిళ్ల వేంకటేశ్వరులు.

5

తెనుఁగుభాషలో

ఛందోలక్షణగ్రంథములు

తెనుఁగుభాషకూలంకషజ్ఞానసంపత్తికి ప్రాచీనసాహితీ సంప్రదాయపరిజ్ఞానమునకు నాధారములైన వ్యాకరణచ్ఛందో లక్షణగ్రంథముల విషయమై పర్యాప్తమైన పరిశీలన జరుగ లేదు. వ్యాకరణములలో తెనుఁగుభాషకు సంస్కృతభాషలో వ్రాయఁబడిన వ్యాకరణములఁగూర్చియే పరిశ్రమ జరిగినట్లుగా, ఛందోలక్షణగ్రంథములయందు సంస్కృతపరిపాటినిఁ బట్టి రచియింపఁబడిన కొన్నిగ్రంథములఁగూర్చియే పరిశ్రమజరిగినది. ఆగ్రంథములే విపులప్రచారమున నున్నవి. వ్యాకరణములలో ఆంధ్రశబ్దచింతామణి అధర్వణకారికావళి ఆవెనుక వాని ననుసరించి రచింపఁబడిన బాలవ్యాకరణము సర్వోసర్వత్ర ప్రమాణములై పరమాధారములైనట్లుగ ఛందోగ్రంథముల యందు క్రీ॥ శ॥ 1656 లో కాకునూరి అప్పకవి రచితమైన అప్ప కవీయము తరువాతవారికాధారమై ప్రమాణమైనది.

అప్పకవి భావికవులు,లక్షణకర్తలు,తనగ్రంథమే ప్రమాణ ముగ నైకొనునట్లు బహునిపుణముగ కట్టుదిట్టము చేసినాఁడు. లక్షణగ్రంథములు లక్ష్యోపలక్షణలు గలవనియు ఒకదానికంటె వేఱొకటి విశేషము చెప్పుచుండుకతమున సకలగ్రంథములును చదువక లక్షణప్రపంచము తెలియకనియు,తనగ్రంథము చదివిన నితరగ్రంథములను చదువుబుద్ధి పొడమకుండ గ్రంథము

లన్నియు వెదకివెదకి సారమంతయు, విపరించితి ననియు వ్రాసి కొన్నాఁడు. అంతకుముందున్న ఛందోలక్షణగ్రంథములన్నింటి కంటె నిందువిషయములు విపులముగ నుండుటచేత వ్యాకరణ ములలో శ్రీచిన్నయసూరి బాలవ్యాకరణమువలె ఛందోగ్రంథ ములలో అప్పకవీయము పరమోపాదేయమై యందు చెప్పఁ బడినదే వేదముగ భావించుస్థితి యేర్పడినది. లేఖకులు, తెలుఁ గున ప్రాచీన కావ్యములగుభారతాదులను వ్రాసినప్పుడంతకు ముందు తమమాతృకలో నెట్లున్నను నప్పకవీయపాఠముల ననుస రించియే వ్రాయుచువచ్చిరి. ముఖ్యముగ ఛందోగ్రంథములయం దప్పకవీయము పుట్టిన తరువాత మార్పులు, కూర్పులు, చేర్పులు విపరీతముగ జరిగినవి. వేయేల? కొన్ని గ్రంథముల స్వరూపమే అప్పకవీయము మార్చివైచిన దన్నచోనిక లక్కిన పాఠభేదముల సంగతియే యెత్తుకొననక్కఱలేదు. ఇంతేకాక ఆంధ్రశబ్దచింతామణి నన్నయకంటగట్టి తనవాదము నిలువఁబెట్టు కొనుటకు వేములవాడ భీమకవికి కవిజనాశ్రయకర్తృత్వము నంటగట్టి ఆయా గ్రంథముల నంతకుముం దెక్కడను కన్పట్టని పాఠములనుదాహరించి నిరంకుశుఁడై [1]తెలుఁగు సాహిత్య ప్రపంచమున పెక్కుసమస్యలు గల్పించి కృతక మగులాక్షణిక పద్ధతి నొకదానిని నిర్మించెను.

---

1 ఈ విపరణమును గూర్చి శ్రీ గిడుగువారి అప్పకవీయపీఠిక చూడుఁడు. ఇదియును శ్రీవావిళ్ళవారిప్రకటితమే. 1924. ఇంతమాత్రమున అప్పకవీయమును నిరసించిరివని తలఁపరాదు. ఆ గ్రంథము విలువ యాతరువాత వివరింపఁబడును.

అప్పకవి నిరంకుశపద్ధతిని కూచిగుంచి తిమ్మకవి ప్రభృతులు నిరసించి యుదారత్వముఁ జూపినను వారి గ్రంథములు విపులప్రచారములో లేకపోవుటచేతను అప్పకవికి పూర్వమున్న ఛందోగ్రంథములు సుపరిష్కృతములై ముద్రితములు గాకుండుట చేతను ఉపలబ్ధములగు ముద్రితగ్రంథములలోని విషయము లైన గ్రహించు ప్రమాణబుద్ధి కేవలము లక్షణైకచక్షుష్కులగు పండితులకు లేకుండుట చేతను నిర్జీవమైన కృతకసంప్రదాయమునందు మనపండితులకుఁగల అభినివేశము, సజీవమును సంప్రదాయసిద్ధమునునగు ప్రాచీనాంధ్రభాషాసాహితీచరిత్రయందు లేకపోవుటచేతను మనఛందోగ్రంథముల పరామృష్టపరిశీలన లేకపోయినదని గ్రహింపఁదగును—కావున తొలుత మనము తెలుఁగుభాషయందు గల ఛందోలక్షణగ్రంథముల వివరణము తెలిసికొనుట అత్యంతావశ్యకము.

తెలుఁగుభాషలో ఛందోలక్షణగ్రంథములు చాలవఱకు ముద్రితములు కాలేదు. ఉన్నవానిలో రెండుమూఁడుగ్రంథములు తప్ప సరిగా పరిష్కరించి ప్రకటించినవి లేవు. ఈఛందోలక్షణగ్రంథములలో శ్రీవావిళ్ల్లవారు ప్రకటించినగ్రంథములే అధికసంఖ్యాకములు. ఇంతకుముందు ఛందోదర్పణము, సులక్షణసారము, ముద్దరాజురామన కవిసంజీవని, అప్పకవీయము, కస్తూరిరంగకవి లక్షణచూడామణి-ఆనందరంగరాట్ ఛందస్సు, అడిదముసూరకపికవిసంశయవిచ్ఛేదము మున్నగులక్షణగ్రంథములెన్నియేని శ్రీవావిళ్ల్లవారు ముద్రించి ప్రకటితము గావించియున్నారు. ఇవి సర్వాంధ్రదేశమున వ్యాప్తిగనుట ఆంధ్రవిద్వత్కవుల కెల్ల విదితమే. ప్రాచీనాంధ్రగ్రంథసముద్ధరణదీక్షా

దక్కు లగు శ్రీవాణీవిళ్ళవేంకటేశ్వరశాస్త్రులవారు నేఁడీచందో లక్షణగ్రంథములను సక్రమముగ చారిత్రకపద్ధతులపైని ప్రకటింపఁబూనుట ఆంధ్రభాషాభ్యుదయహేతువని చెప్పనగును. వారికోరికపైని నేనీచందోలక్షణగ్రంథములసూచికను సంకలితముగావించితిని. ప్రాజ్ఞులు మేలెంచికొందురుగాత!

1. కవిజనాశ్రయము.—క్రీ॥ శ॥ 1100 కి పూర్వము. నేఁడు మన కుపలబ్ధము లైనగ్రంథములలో ప్రాచీనమైనది కవిజనాశ్రయము. ఇది మల్లియరేచన రచితము. జైనసాంప్రదాయికము. దీనిని వేములవాడభీమకవి కృతిగా నాంధ్రసాహిత్యపరిషత్పత్రికమున క్రీ॥ శే॥ కొజయంతిరామయ్యపంతులుగారు1917లో ప్రకటించియున్నారు. ఇది కన్నడభాషలో నాగవర్మచే క్రీ॥ శ॥ 990 ప్రాంతమున రచిత మగుఛందోంబుధి ననుసరించి రచిత మైనది. దీనిలోనుండి యొకపద్యమును మడికిసింగన సకలనీతి సమ్మతమున నుదాహరించినాఁడు. ప్రాచీనకాలమునుండి యీ గ్రంథములోని పద్యములు లాక్షణికు లందఱు నుదాహరించియే యున్నారు. ఇదియే నేఁడు పునఃపరిష్కృతమై ప్రకటిత మైనది. భీమనఛంద మనుపేర వెలసినది ఇదియే.

2. గోకర్ణఛ్ఛందస్సు.—క్రీ॥ శ॥ 1130 ప్రాంతము. ఇది సమగ్రముగ దొరకలేదు. గౌరన లక్షణదీపికలోను అప్పకవీయ మునను రంగరాట్ఛందమునను నిది యుదాహృతమై యున్నది. కావునది క్రీ॥ శ॥ 11వ శతాబ్దికి పూర్వపుదనుట నిశ్చయమే. క్రీ॥ శ॥ 1127 లో నున్నవర్ధమానపురాధీశ్వరుఁడగుగోకర్ణదేవుఁడు దీనికిఁ గృతికర్తయో కృతిపతియో అగును. ఈతఁడు సూర్యవంశక్షత్రియుఁడు. తెలుఁగు చోడవంశీయుఁడు. గోకర్ణ

చ్ఛందస్సులోని "భాస్కరకులవిలసితవార్ధిచంద్ర! గోకర్ణనృపా" అనునది పైనిపద్యమునుస్థిరపఱచుచున్నది. కావున ఈచ్ఛంద స్సును నాఁటిదే.

3. కవివాగ్బంధనము.—తిక్కన సోమయాజి కృతము. 1260 ప్రాంతము. దీనిప్రతి తంజావూరి పుస్తకభాండాగారమునఁ గలదు (సంఖ్య 703). అముద్రితము-ప్రతి సమగ్రముగ లభ్యమగుచున్నది. "ఇదియే కవిసార్వభౌమచ్ఛందస్సు-సంఖ్య 1289 సమగ్రము." అని ప్రాచ్యలిఖితపుస్తక శాలలో గలదు.

4. అధర్వణచ్ఛందస్సు—అధర్వణకృతము. క్రీ॥శ॥1300 ప్రాంతము. ఇదియు సమగ్రముగ దొరకలేదు. గౌరన లక్షణ దీపికలో కొన్నిపద్యములు మాత్రమే లభ్యములు. గౌరనలక్షణ దీపికలో నుదాహరించిన కతన నిది క్రీ॥ శ॥ 1400 పూర్వపుది కావచ్చును. ఈతని భారత ముద్యోగ పర్వమునుండి పద్య ములు తాతంభట్టు కవిచింతామణిలో నుదాహరించినాఁడు.

5. శ్రీధరచ్ఛందస్సు—క్రీ॥ శ॥ 1350 ప్రాంతము-శ్రీధ రునికృతము. శ్రీధరచ్ఛందస్సులో 'అరిరాయవిభాళ సోమయవ సీపాలా' అను సంబోధనమువలన నీతఁడు ఆర్వీటి రామరాజు త్తాత సోమభూపతికాలమువాఁడని తెలియఁదగును. గౌరన అప్పకవి, రంగకవి, శ్రీధరుని నుదాహరించిరి. ఇందుండి కొన్ని పద్యములుమాత్రమే లభ్యములు.

6. కవిరాట్పచ్ఛందస్సు—1380 ప్రాంతము. ఇందులోని పద్యముల నప్పకవి యుదాహరించినాఁడు—ఈతఁడు వెన్నెల కంటి జన్నయ్య దేవకీనందన శతకమునఁ బేరొక్కనఁబడిన కవి

రఘుశ్రేష్ఠుడైన సీకాలమువాడే. ఇందుండి రెండుపద్యములు మాత్రమే లభ్యములు

7. కావ్యాలంకారచూడామణి-క్రీ॥ శ॥ 1402—1407 మధ్యరచితము. విన్నకోట పెద్దనకృతి. ఇందు 9 యుల్లాసములు గలవు. అందు మొదటియాఱును నలంకారవిషయికములు. 7-8 ఛందస్సు-9 వ్యాకరణము-ఈ గ్రంథములోని, 7,8,9 యుల్లాసములు తొలుత ఆంధ్రసాహిత్యపరిషత్పత్రికలోఁ బ్రకటితములైనవి. గ్రంథమంతయు 1929 లో బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయశాస్త్రిగారిచేఁ బూర్తిగ ప్రకటితమైనది.

8. అనంతచ్ఛందస్సు, ఛందోదర్పణము*—క్రీ॥శ॥1435. వావిళ్ల వారిచే 1921 లోఁ బ్రకటితము. నేఁడు తిరిగి వారిచేతనే ముద్రితము (1947.) ప్రసిద్ధమగు ఛందోగ్రంథము.

9. కవిగజాంకుశము—భైరవకవి. క్రీ॥శ॥1440 గణవర్ణాదుల మేలుకీడులు తెలియఁజెప్పునది. లాక్షణికులచే నుదాహృతమైనది. మూలప్రతులు రెండు తంజావూరు పుస్తకభాండారములోనివి. సంఖ్య. (696 - 697) ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక 18 సం. సంచిక 2. 114 - 121 పుటలలో ముద్రితము. దీనిని ప్రత్యేకగ్రంథముగా వావిళ్లవారే ప్రకటించిరి.

10. కవిసర్వజ్ఞారుడము—కాచన బసవనకృతము. క్రీ॥ శ॥ 1470 ప్రాంతము. 1550 ప్రాంతమున చిత్రకవి పెద్దన బసవనను స్తుతించినాఁడు. ఇది ప్రసిద్ధలాక్షణికోదాహృతమే. గ్రంథము పూర్తిగా లభింపకపోయినను చాలభాగము చిక్కుచున్నది.

---

* ద్వితీయముద్రణ పీఠికాకర్త, శ్రీనిడుదవోలు వేంకటరావు, ఎమ్.ఏ.
ప్రథమముద్రణపీఠికాకర్త. శ్రీగిడుగు సీతాపతిగారు.

లభించునంతవఱకు ముద్రింపఁబడినది. ఆంధ్రసాహిత్యపరిషత్తున, ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారమునఁ బ్రతులు గలవు. (డి1283) ఇందులోని పద్యములు శబ్దరత్నాకరమున నుదాహృతములైనవి.

11. ప్రయోగసారము—కాచన బసవన కృతము. ఇందు ప్రయోగములు ప్రాచీనకవులనుండి చూపఁబడినవి. అముద్రితము. వ్రాతప్రతి ఆంధ్రసాహిత్యపరిషత్తులోఁ గలదు.

12. కవిచింతామణి—పెల్లంకితాతంభట్టకృతము. క్రీ॥శ॥ 1480 ప్రాంతము. ఈతఁడు ప్రసిద్ధుఁడగుపండితుఁడు. కవిచింతామణి సమగ్రముగా లభించుచున్నది. శ్రీవావిళ్లవారే దీనిని ప్రకటించుచున్నారు. నాలుగధికారములుగలవు. ప్రా. పు. భా. సంఖ్య. 1278. ఈతనిదే కృతి వేఱొకటి:—

13. ఛందోదర్పణము—ఇది తంజావూరి పుస్తకశాలలో గలదు. సంఖ్య 71ఆ. ఇదియు నముద్రితము. అప్పకవీయమున దీనిని అనంతునిఛందోదర్పణమును వేఱుగాఁ జెప్పుటకే అనంతామాత్యచ్ఛంద మని, చందోదర్పణ మని స్పష్టపఱచినాఁడు. పై రెండును త్వరలో శ్రీవావిళ్లవారిచేముద్రితములు కానున్నవి.

14. లక్షణసారసంగ్రహము—చిత్రకవి పెద్దన రచితము. క్రీ॥ శ॥ 1550 ప్రాంతము. ఆ ఆఖ్వాసములు. ఇందు ఏ వ ఆఖ్వాసమున తెనుఁగున నేలక్షణగ్రంథమునలేని నాటకలక్షణము గలదు. ఆంధ్రసాహిత్యపరిషత్పత్రికమున 1937 లో పీఠికతోడఁ బ్రకటింపఁబడినది. *

---

* పీఠికాకర్త శ్రీ నిడుదవోలు వెంకటరావు, ఎమ్. ఏ.

15. సులక్షణసారము—లింగమగుంట తిమ్మన కృతము. క్రీ॥శ॥1560 ప్రాంతము. ఇందు ప్రాచీన గ్రంథములనుండి లక్ష్యము లనేకములు చూపఁబడినవి. ఇందులో కవితారచన కనుకూలించు ఛందోపద్ధతి సులభగ్రాహ్యముగ నుండుటచే నాభాగము క్రీ॥ శ॥ 1862 లోనే ముద్రణభాగ్యము నందినది. దానినే శ్రీ వావిళ్ల వారు తక్కిన భాగమంతటిత్రోగూడ సంపూర్ణముగ నేఁడు ముద్రించియున్నారు. *

16. బాలబోధచ్ఛందస్సు—ఇది యొక అపూర్వఛందో గ్రంథము. ఇప్పటి కలభ్యము లగుననేక ప్రాచీన గ్రంథము లందుదాహృతము లైనవి. ఇది లింగముగుంట తిమ్మనకృత మని కౌలూరి ఆంజనేయకవి తన సుకవికర్ణామృతమునఁ జెప్పినాఁడు-దీనిప్రతి ఆంధ్రసాహిత్యపరిషత్తులోఁ గలదు.

17. కవిసంజీవని—ముద్దరాజు రామన. 1550 ప్రాంతము. ఇది వావిళ్ల వారిచేత ముద్రితమైనది. ఇది యింకను ప్రతుల సహాయమునఁ బునర్ముద్రణము సేయఁదగినది. ముద్దరాజు పెదరామన రాఘునపాండవీయవ్యాఖ్యాత. అప్పకవి దీనినుండి 60 పద్యములు నుదాహరించెను.

18. లక్షణదీపిక—వార్తాకవి రఘునాథయ్యకృతము. 1600 ప్రాంతము. అప్పకవియు, కస్తూరిరంగకవియు దీని నుదాహరించిరి. ఇదియు వావిళ్లవారిచే ముద్రితము కానున్నది.

19. లక్షణవిలాసము—కర్తపేరు తెలియదు. 1600 ప్రాంతము. ఇది అప్పకవి యుదాహరించినది. ప్రతి ఆంధ్ర సాహిత్య పరిషత్తులోఁ గలదు.

---

* మన్మిత్రులు విద్వాన్ శ్రీ రాపూరి దొరస్వామిశర్మగారు దీని పరిష్కరించిరి.

20. మల్లన వాదాంగదచూడామణి—అసమగ్రము.

పైలక్షణగ్రంథములే కాక, కస్తూరి రంగకవి తన లక్షణచూడామణిలో యీక్రింది దశవిధచ్ఛందోగ్రంథములఁ బేరొక్కనినాఁడు:—

కం. "చను నుత్తమగండాధ
ర్వణ హానుమ దనంత సుకవిరాట్సు జయదే
వనుత శ్రీధర గోక
ర్ణ నీలకంఠాది భీమనచ్ఛందంబుల్".

అవి, 1. ఉత్తమగండచ్ఛందము. 2. అథర్వణచ్ఛందము. 3. హానుమచ్ఛందము. 4. అనంతచ్ఛందము. 5. కవిరాట్సుచ్ఛందము. 6. జయదేవచ్ఛందము. 7. శ్రీధరచ్ఛందము. 8. గోకర్ణచ్ఛందము. 9. నీలకంఠచ్ఛందము. 10. భీమనచ్ఛందము అనునవి.

పైవానిలో 1. భీమన (కవిజనాశ్రయము) 2. గోకర్ణ 3. అథర్వణ 4. శ్రీధర 5. కవిరాట్సు 6. అనంతచ్ఛందస్సులను గూర్చి ముందు తెలుపబడినది. తక్కినవానిలో (3) హానుమచ్ఛంద మనగా హనుమంతుని కంకితముగాఁ జెప్పబడిన లక్షణసార సంగ్రహమని నాయభిప్రాయము. ఇది చిత్రకవిపెద్దన రచితము. (చూ. 14 సంఖ్య). హనుమంతునిపరముగ వేఱొకచ్ఛందో గ్రంథము కానవచ్చుట లేదు. మఱియు నిది ప్రసిద్ధమైనదే.

ఉత్తమగండ చ్ఛందస్సు, ఉత్తమగండ బిరుదముగల సాళువకడపరాజున కంకితముగా రచితమైనట్లు కానవచ్చుచున్నది.

కంపరాజు హాయలక్షణసారకృతిపతి. క్రీ॥ శ॥ 1432 ప్రాంతము వాఁడు. ఈతీయు నిందలి పద్యములు "ఉండు ఛందాల నుత్తమగండవర్య" అనుమకుటముతో కవిసర్వగారుడమునఁ గన్పట్టుచున్నవి.

జయదేవచ్ఛందము. ఇందలిపద్యములు లక్షణగ్రంథ ములయం దుదాహృతములు. కవిజనాశ్రయమున నుదాహృతుఁ డైన జయదేవుఁడు సంస్కృతమున ఛందశ్శాస్త్రముఁరచియించెను. అతడు చాలప్రాచీనుఁడు. క్రీస్తుశకము 1, 2 శతాబ్దులలో నుండునని పరిశోధకులు తెల్పుచున్నారు. ఆ సంస్కృత గ్రంథమునుబట్టి తెనుఁగున నొకలక్షణగ్రంథము రచితమై యుండును. తే మేంద్రుఁడు, కవిభల్లటుఁడు మొదలగు తెలుఁగుకవులవలె నీఛందశ్శాస్త్రగ్రంథితయు జయదేవనామ ముతో గ్రంథము రచియించియుండును. ఈతనింకను గుర్తుకు తగులలేదు.

నీలకంఠచ్ఛందస్సు—లక్షణగ్రంథములలో నుదాహృతము. ఈగ్రంథమునుగూర్చి గ్రంథకర్తనుగూర్చివివరములు తెలియవు. పైవానిలో కొన్ని యప్పకవీయమున నుదాహృతము లగుటచే క్రీ॥ శ॥ 1656 నకు పూర్వమున వెలసినవి యగుటకు సందేహము లేదు. నీలకంఠచ్ఛందస్సు ప్రాచీనమగునని శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రుల వారభిప్రాయపడియున్నారు. (చూ. క్రీడాభి రామపీఠిక.) ఇదిగాక విశ్వేశ్వరచ్ఛందము మున్నగువానిని గూర్చి వివరములు తెలియరాలేదు.

21. అప్పకవీయము—క్రీ॥ శ॥ 1656. జగమెఱిఁగిన బ్రాహ్మణునకు జందెమేల యనున ట్లీగ్రంథమునుగూర్చి వివ

రణ యిచ్చట ననావశ్యకము. దీనికి వావిళ్లవారు ముద్రించి నదే ముఖ్యముద్రణము.

22. ఆంధ్రప్రయోగరత్నాకరము—గణపవరపు వేంకట కవి. క్రీ॥ శ॥ 1676. ఈప్రశస్తలక్షణగ్రంథమున నేఁడు మనకు లభ్యములుకాని యపూర్వగ్రంథము లుదాహృతములైనవి. ప్రస్తుతము ముద్రితమై వ్యాప్తిలో నున్నశివతత్త్వసారములో లేని పద్యము లిందున్నవన్న దీని ప్రాశస్త్యము తెలియఁగలదు. ఇది అముద్రితము. తంజావూరి పుస్తకశాలలో నున్నది. శీఘ్రముగ ముద్రణ కెక్కనున్నది.

23. లక్షణ చూడామణిలేక ఆనందరంగరాట్ఛందస్సు—కస్తూరి రంగకవికృతము క్రీ॥ శ॥ 1740--50 ప్రాంతము. ఇదియు వావిళ్లవారి ముద్రణమే. ఇందలి నవతారిక చారిత్రికముగ చాల విలువగలది. తిరిగి వివరణములతో ముద్రింపఁదగినది.

24. సర్వలక్షణసారసంగ్రహము—క్రీ॥ శ॥1740. కూచిమంచి తిమ్మకవి సార్వభౌముఁడు రచియించినది. అధునాతన లక్షణగ్రంథములలో విలువగలది. ఒక్క శ్రీనాథమహాకవి రచనలనుండి 160 ప్రయోగములు గలవు. ఎట్టాప్రెగ్గడ రామాయణము, శృంగారషష్ఠము మొదలగు నపూర్వగ్రంథము లిందుదాహృతములైనవి. ఈ వఱకు ముద్రితమైనదే కాని దీనిని సంపూర్ణముగ పరిష్కరింపఁజేసి శ్రీవావిళ్ళవారే ముద్రింప నున్నారు. అప్పుడీ గ్రంథప్రశస్తి తేటపడును.

25. కవిసంశయవిచ్ఛేదము—అడిదము సూరకవికృతము. క్రీ॥ శ॥ 1760. ఇందు తద్భణములను గూర్చి చెప్పఁబడినది. ఆ

విషయ మేలక్షణగ్రంథమునను నింత విపులముగఁ దెలుపఁ బడి యుండలేదు. దీనిని వావిళ్ళవారే ముద్రించిరి.

26. శ్రీకృష్ణభూపాలీయము—మైసూరిరాజగు శ్రీకృష్ణ రాజేంద్రవడయరున కంకితముగ చంద్రకవి రచితము. ముద్రితము. విశేషములు లేవు.

27. లక్షణవిలాసము—పెనుమర్తి వేంకటార్యుఁడు. దీనినే యతిప్రాస విలాసమని యందురు.

ఇది అముద్రితము. ఇందు పురుషార్థసారము మొదలగు పూర్వగ్రంథములనుండి పద్యము లుదాహృతములు. (సంఖ్య. ప్రా. పు. భా. 1815.)

28. వీరభూపాలీయము—క్రీ॥ శ॥ 1819. మైసూరి ప్రభువగు కళువె వీరరాజుపేర రచితము. అముద్రితము.

29. సరసాంధ్రవృత్తరత్నాకరము—వెల్లలూరి లింగన మంత్రికృతి. అముద్రితము

30. నృసింహ మాలాద్యిచ్ఛందస్సు—ఇది యముద్రితము ప్రా. పు. భాలోగలదు.

31. కవితాలక్షణసారచ్ఛందస్సు—ఓరుగంటి రామకవి కృతము. ఇందు ఉదాహరణాది భేదములను గుఱించి విపుల ముగాఁ జెప్పఁబడినవి.*

---

*ఇవి యేలక్షణగ్రంథమునందును చెప్పఁబడలేదు. చూడుఁడు "ఉదాహరణవాఙ్మయ" చరిత్ర-శ్రీనిడుదవోలు వేంకటరావు, ఎమ్. ఏ. పుటలు 200-210 పుటలు.

32. లక్షణశిరోమణి - పొత్తపు వేంకటరమణకవి. ఇది విపులమగులక్షణగ్రంథము. ఇందు గద్యపద్యకావ్యరచనావిధానము సమగ్రముగఁ గలదు. ఇదియును ముద్రణమునకు సిద్ధముగ నున్నది. రచనాకాలము 17 వ శతాబ్ది.

33. గరళపురీచ్ఛందస్సు - ఇది వీరభూపాలీయమునను ప్రతిబింబము. అముద్రితము. ప్రా. పు. భా. లోఁగలదు.

34. సకలలక్షణసారసంగ్రహము - ఉప్పలూరి వేంకట రెడ్డికృతము. అముద్రితము. విశేషములు లేవు.

35. సుకవిజనమనోరంజని. ఆంధ్రలాక్షణికచక్రవర్తి కూచిమంచి వేంకటరాయకవిప్రణీతను. ఇది అప్పకవీయమును ఖండించుచు వ్రాసిన విపులవిమర్శనాసహితమగు లక్షణగ్రంథము. ఇది ముద్రితమైన చాలవిషయములు మనకుఁ దెలియఁగలవు.[1]

పై లక్షణగ్రంథములలోఁ బ్రసిద్ధములై వ్యాప్తిలోనున్నవి తప్ప తక్కిన గ్రంథము లన్నియు నానుపూర్వ్యగలేక కలగూరగంపగ నున్నవి.అయినను నాయాపద్యము లే యే గ్రంథములనుండి సంకలనము గావింపబడినవో తెలిసికొనుట కాధారము లేకపోలేదు. ఈ గ్రంథము లన్నియు సంపూర్ణములైనను నసంపూర్ణములైనను తాళపత్రములమీఁద నున్నవి యథామాతృకముగాఁ గాగితపుప్రతులు వ్రాయించి వానిని

---

1 తంజావూరి పుస్తకభాండాగారమున నిట్టి ఛందస్సులభాగములు వ్రాయఁబడిన తాళపత్రగ్రంథసంకలనములు సంఖ్య 705 నుండి 712 వఱకును గలవు. ఇంకను రంగయరచించిన సర్వలక్షణసారమను బృహత్ గ్రంథము (సంఖ్య 714) గలదు. ఇందు ప్రాచీనమహాకావ్యమైన నన్నిచోడుని కుమారసంభవమునుండియు, రంగనాథుఁడు మొదలగు ప్రాచీనకవుల శతకకృతులనుండి పెక్కుపద్యము లుదాహృతములైనవి.

*

సరిచూచినచో కొన్నిగ్రంథములు మనకు పూర్తిగ లభ్యములు కాకపోయినను, సంపూర్ణగ్రంథముల యాథారమున నాయసం పూర్ణములను నిశ్చయముగా నాయాగ్రంథములకు సంబంధిం చిన భాగములే యని నిర్ధరింపవచ్చును. మఱియును నేము మన కుపలబ్ధములు కాని ప్రాచీనకవికృతులనుండి పద్యములు లభిం చును. ఇట్టిచని దేశమున మనకు లభ్యమగు ఛందోగ్రంథముల తాళపత్రప్రతు లన్నియు సమకూర్చినగాని కాదు. అవి మును పటికన్న లభ్యమగు నవకాశములున్నను వానిని సమీకరించి శాస్త్రీయమైన పద్ధతులపై మూలగ్రంథమును పరిష్కరించి విపులవ్యాఖ్యానముతో ప్రకటించు నవకాశము లేసంస్థలును గలుగఁజేయలేదు. ఆంధ్రభాషాతత్త్వసాహితీసంప్రదాయపరి జ్ఞానమున కత్యావశ్యకమగు నీలక్షణగ్రంథపరిశ్రమ యెంత త్వ్వరలో జరిగిన నంతత్వ్వరలో తెనుఁగుభాషావిశిష్టత తేట పడును.

కవిజనాశ్రయము

కవిజనాశ్రయము మన కుపలబ్ధము లైనఛందోలక్షణ గ్రంథములలో ప్రాథమిక మని చెప్పనగును. ప్రసిద్ధ లక్షణవేత్త అప్పకవి, ఛందోగ్రంథకారులను పేరొక్కొనునప్పుడు మొదట కవిజనాశ్రయకర్త భీమనయే పేరొక్కొనెను. "భీమన పదిచెప్పె, ననంతామాత్యుఁడు చేసె వెనుక యతులికువదినాల్గామోద కొందఱు కవిగ్రామణు లిరువదియునేడు గావించి రొగిఁ" అనియు,

"హరభక్తుం డగుభీమసత్కవి యనంతామాత్యునిం బెద్ద సద్వారునిన్ దాతన"అనియు నిట్లు పేరొక్కొనుటచే నప్పకవికాలము

నుండియు నిదియే ప్రాథమికమైన ఛందోగ్రంథమని పండితలోక మున నభిప్రాయము దృఢపడినట్లు స్పష్టమగుచున్నది.

ఈ తరువాత భాషావాజ్మయపరిశోధనముల మూల మున నప్పకవియభిప్రాయమే స్థిరపడినది. కవిజనాశ్రయము క్రీ. శ. 1300 ప్రాంతములకే సంకలనగ్రంథములం దుదాహృత మైనది. అందుచే నంతకుముందే యది వెలసియుండవలయును గదా! మఱియు నీనఱకు గ్రంథకర్తగా వ్యవహృతుఁడగు చున్న వేములవాడ భీమకవి కాలము కూడ నిప్పుడు మనకు నిర్వివాదముగ క్రీ. శ. 1150-1180 ప్రాంతమని స్పష్టపడినది.

మఱియు నిగ్రంథమున దోషాధికారము మొదలనున్న యీ క్రిందిపద్యము నన్నెచోడమహాకవి కుమారసంభవకావ్య మున సప్తమాశ్వాసాదియందు కొలదిమార్పులతో కన్పట్టు చున్నది.

కుమారసంభవము

శ్రీశ్రితవక్షుఁడు ముక్తి
శ్రీశ్రితసహజావదాతచిత్తుఁడు వాణీ
శ్రీశ్రితసుముఖుఁడు కీర్తి
శ్రీశ్రితదిఙ్ముఖుఁడు శేషనిధి వేర్మొక్.

కవిజనాశ్రయము

శ్రీశ్రితవక్షుఁడు విద్యా
శ్రీశ్రితముఖుఁడఖిలజనవిశేషితకీర్తి
శ్రీశ్రితభువనుఁడుసుకవిజ
నాశ్రయుఁడెఱిఁగించుకృతులనగు దోషంబుల్.

ప్రాచీనజైనకన్నడ కావ్యములనుండి పదములు సమా సములు గ్రహించిన నన్నెచోడడు కవిజనాశ్రయమునుండియే దీనిని గ్రహించియుండును. ఇట్టిసంవాదము లాతనిగ్రంథమున చాల గలవు. నన్నెచోడడు క్రీ. శ. 1130-40 ప్రాంతమువా డగునప్పుడు కవిజనాశ్రయము క్రీ. శ. 1100 ప్రాంతమునసే వెలసినదని చెప్పుటకు వీలుకలుగుచున్నది.

కాబట్టి యీగ్రంథరచన మాకాలమునంజై యుండు ననుటలో విప్రతిపత్తి లేదుగదా!

వస్తుస్థితి యట్లుండగా కవిజనాశ్రయము క్రీ. శ. 1330 ప్రాంతమున రచితమైన కావ్యాలంకారచూడామణి తరువాత వెలసినదని శ్రీవర్ష్ముల చిన్నసీతారామస్వామిశాస్త్రుల వారు వ్రాయుట సరికాదని యెన్నగలను.

ఈ తరువాత 1927 సం. లో పెద్దనకాలము క్రీ.శ॥ 1402 ప్రాంతమని శాసనములమూలమున స్థిరపడినది. దీనినిఁ బట్టి చూచిన కవిజనాశ్రయరచనాకాల మింకను 14-వ శతాబ్ది చివఱికో పదునైదవశతాబ్దిప్రారంభమునకో వచ్చునుగదా! పెద్దనకాలమిట్లు స్పష్టముగానింతకాలమునుండియు తెలియు చుండగా నీ నడుమ 1949 అప్పకవీయతృతీయాశ్వాస వివరణ మును ప్రకటించిన శ్రీ వేదులరామశాస్త్రిగారు ఈనాఁడు పరా స్తమైన శ్రీవర్ష్ములవారికాలనిర్ణయమును ప్రమాణీకరించి కవిజనా శ్రయము కావ్యాలంకారచూడామణి తరువాతిది యని వ్రాయుట కరమాశ్చర్యకరమై గ్రంథకర్తృచరిత్రానభిజ్ఞతను సూచించుచున్నది.

కవిజనాశ్రయ ప్రాచీనతను నిర్ణయించుట కింకొక యాధారముకూడగలదు. అఱవభాషలోఁ బండ్రెండవశతాబ్దికి పూర్వము వెలసిన ఛందో గ్రంథములో 'యాప్పిరుంగలమ్ కారికై' అను నది చాలప్రసిద్ధమైనది. ఇది కారికారూపముగ నున్నది. దీనికి నొకవృత్తిగూడ కలదు. అందు అఱవభాషాఛందోలక్షణగ్రంథ ములేగాక కర్ణాటాంధ్రచ్ఛందోగ్రంథములుకూడ పేరొక్కొనఁ బడియున్నవి. అందుండి మనకుఁ గావలసినభాగము నిందుదాహరించుచున్నాఁడను. "వీనినంతయు చరణాశ్రయమను జయదేవ మును మిశ్రాకృతియను (మిథ్యాకృతియను) పింగళమును, మా పింగళము, రణమూమంజూపా చంద్రకోటి చ్ఛందస్సును, గుణ హాంకియనెడి కర్ణాటకఛందమును, *రేచి (కౌ) యాపుశెయ్యద వడుగచ్ఛందమును అయిన వానిలోను మాపురాణము మొద లైన అఱవగ్రంథములలోను ప్రవేశముగలవారి నడిగి తెలుసు కొనునది. వీనినంతయు వివరించి చెప్పినయెడల విస్తారమగును."

యాప్పరుంగళమ్. వృత్తి.
. యాప్పరుంగలమ్. కారిక పుట. 490.

ఈ విషయమును తొలుత ఆంధ్రలోకమున కెఱుకపఱచి నది కీర్తిశేషులు శ్రీవేటూరిప్రభాకరశాస్త్రిగారు. (చూడుఁడు. రాజరాజనరేంద్రపట్టాభిషేకసంచిక "నన్నయకుఁ బూర్వపు ఛందస్సు" అను వ్యాసము.)

---

* పై వానిలో రేంచియాపుశెయ్యద వడుగచ్ఛందము, 'అనునదియే రేచనకవిజనాశ్రయము. వడుగచ్ఛందము అనఁగా తెనుఁగుఛందము. కాఁబట్టి ఈ ఛందస్సు క్రీ. శ. 12-వ శతాబ్దికి ముందే రచితమైనదని చెప్పనొప్పును-

అయితే, 12-వ శతాబ్ది కెంతకాలమునకు ముందిది రచితమైనది యని నిర్ణయించుటకుఁ గూడ ప్రమాణాధారము గలదు. కన్నడభాషలో క్రీ. శ॥ 940 ప్రాంతములలో కవిరాజ కులవాంస బిరుదాంకితుఁడగు నాగవర్మ 'ఛందోంబుధి' యను కన్నడలక్షణగ్రంథమును రచియించియున్నాఁడు. ఇది కన్నడ భాషాలక్షణగ్రంథములలో ప్రశస్తమైనది. ప్రాథమికమైనది. ఈ రెండింటికిఁ బోలికలు చూపుచున్నాఁడను.

కవిజనాశ్రయము

ప్రథమ.—సంజ్ఞాధికారము.

ద్వితీయ.—సమవృత్తాధికారము - వియతిచ్ఛందోఽధికారము. యతిచ్ఛందోధికారము. ఉద్ధర మాలావృత్తములు. దండకము. అర్ధసమవృత్తములు.

తృతీయ.—జాత్యధికారము. కందాది మాత్రావృత్తములు. తెనుఁగు విషయజాతివృత్తప్రకరణము.

చతుర్థ.—షట్ప్రిత్యయాధికారము.

పంచమ.—దోషాధికారము.

నాగవర్మ ఛందోంబుధి

ప్రథమ.—సంజ్ఞాప్రకరణము

ద్వితీయా.—సమవృత్తము

తృతీయ.—మాలావృత్తము (ఉద్ధరమాలా వృత్తములు) అర్ధసమవృత్తము. అనుష్టుప్‌వృత్తము

విషమాదివృత్తము.—వైతాళీయము, రఘుటా లక్షణము. దండకము

చతుర్థ.—జాతిప్రకరణము. కందాదిమాత్రావృత్తములు

పంచమ.—కర్ణాటవిషయజాతివృత్తప్రకరణము

షష్ఠ.—షట్ప్రత్యయవివరణము.

కవిజనాశ్రయరచయిత, నాగవర్మ ఛందస్సును ననుసరించి రచియించిన ట్లీక్రిందియుదాహృతులనుబట్టి నిర్ణయింపవచ్చును.

క. జయదేవాదిచ్ఛందో
నయమునసం తెసరూపునం జెలువుగ మ,
ల్లియరేచన సుకవిజనా
శ్రయుఁడీ ఛందంబుఁ జెప్పె జనులకు నొనరన్.

కవిజనాశ్రయము (గ్రంథాంతము.)

మఱియు నాగవర్మ జయదేవుని నుతియించినాఁడు.

నాగవర్మ:—చంధోంబుధి షష్ఠాధికారము మొదలు.

క. జయదేవాద్యర్ఛందో
న్వయప్రయోగతరమూషువం పేరటం ని
ర్ణయమాగిర లింషప్ర
త్యయమున్ జెల్వాగెవేర్వ నంబుజవదనే !

ఇంకను జాత్యధికారమున కంద త్రిపదలక్షణములలో చంధోంబుధితోఁ బోలికలుగలవు. దోషాధికారమున కవిరాజమార్గమున బోలికలు గలవు.

పైవిషయములఁ బరిశీలించి చూచినచో కవిజనాశ్రయము 10—12 శతాబ్దముల మధ్యననగా క్రీ. శ. 1100 ప్రాంతముల రచితమైనట్లు నిర్ణయింపవచ్చును.

మఱియు కవిజనాశ్రయములోని ఈ క్రిందిపద్యము మడికి సింగన సకలనీతి సమ్మతములో వేరొకానబడినది.

క. అదురంగ వేల్పులచేఁ గ
బ్బము సెప్పియకాదె వరమువడసిరి మును బా
ణమయూరాదులు సత్కా
వ్యము సెప్పినఁ బడయరాని వస్తువు గలదే?

(సంజ్ఞాధికారము.) పుట. 3.

(చూచుఁడు. సకలనీతి సమ్మతము)

మడిగిసింగన క్రీ. శ. 1400 ప్రాంతమువాఁడు. దీనిని బట్టిచూచినను, ఈగ్రంథము 13-వ శతాబ్ది వెనుకకురాదు.

భీమకవి ప్రాచీనుఁడని చెప్పువారి కాధారము అప్పకవీయమునందలి.

" భీమన పదిచెప్పె ననం
తామాత్యుడు చెప్పె వెనుక యతు లిరువదినాల్గు "

అనుపద్యమేయయిన, ఈ పదియతులు నన్నిప్రతులయందు లేవు కావున అప్పకవీయము రచితమైననాటికుండి, యిందును నా పది యొక్కినవని తలంచుట సమ జసము. ఆకాలమునకు లక్ష్యముగావెలసిన నన్నయ భారతములో నందులో చెప్పబడిన ప్రాదియతులు, శకంధ్వాదియతులు, అఖండయతులు మున్నగు నవి లేవు. కావున అప్పకవికి పూర్వము లిఖితములైన కవిజనా శ్రయప్రతులే ప్రమాణము. వానిలో కొన్ని నేములభించు చున్నందున నేటి ముద్రణమునం దివిప్రక్షిప్తములుగా చూప బడినవి. కాననీనిషయము భీముకవి ప్రాచీనతను సమర్థింపఁజాలదు.

చంధోగ్రంథములలో నేమి, కావ్యములలో నేమి ప్రాచీనరచనలలో నేమి, రచనలు మిక్కిలి యిమిడికగలిగియుండి, సూత్రప్రాయములైయుండును. కవిజనాశ్రయరచన పుట్టిది గావునన్నే, తరువాత ఛందోగ్రంథము లన్నింటియం దిది యొక్కినది. దానిచేతనే దీనిస్వరూపము నిర్ణయించుట మిక్కిలి దుస్సాధ్యమైనకార్యము.

బహుముఖములుగా లక్షణగ్రంథములలో చెదతీ యున్న నిందులోని పద్యముల గుర్తించియు, వ్రాతప్రతుల లోని పాఠములు సరిచూచియు దీనిని సవరించుట మిగుల ప్రయాసకరమైనది.

ఇందులోని అర్ధసమవృత్తాధికారమును ముఖ్యముగా పరిశీలించినయొడల దీనినెంతజాగ్రత్తగపరిశోధించి నది తేటపడక మానదు. ఇప్పటి కీగ్రంథమున కొక సరియగురూప మేర్పడినదని, అది చాలా ప్రామాణికముగ నిర్వహింపఁబడినదని చెప్పుట కేమాత్రము సందేహము లేదు. ప్రస్తుత మీ ఛందస్సుఁగూర్చి కొన్ని ముఖ్యవిషయముల నిందు క్రోడీకరించుచున్నాను.

1 ఇది తెలుగు చ్ఛందస్సులలో ప్రాచీనమైనది.

2 తెనుఁగున జైనసంప్రదాయములను దెలుపు గ్రంథ ములలో నిది యొకటి.

3 క్రీ. శ. 517 ప్రాంతము వాఁడగు విష్ణుకుండిన మాధవ వర్మ (జనాశ్రయి) రచితమగు జనాశ్రయిచ్ఛందము దీనికి మూల మనఁదగును.

4 కన్నడ నాగవర్మ చ్ఛందస్సునకు దీనికి సామ్యములు గలవు.

5 ఇందు మాత్రాచ్ఛందస్సులలో రగడల గూర్చి ప్రస్తావన లేదు. అప్పటికి కావ్యములలోనివి చేరకపోవుటయే కారణము.

6 ఇందు పూర్ణబిందు ప్రాస (శివకవులు ప్రయోగించినది) కలదు. దీనిని పూర్ణార్ధబిందు ప్రాసమని కీర్తిశేషులు ప్రభాకర శాస్త్రిగారు వాడినారు. పూర్ణార్ధబిందు ప్రాసమను పేరు స్పష్టముగా లేక సందేహాముల కెడమిచ్చును. పేలయనఁగా పూర్ణమునకు, అర్ధబిందువునకు వేఱ్ఱోఱుగా పూర్ణబిందు ప్రాసమని అర్ధబిందు (సము ప్రాసమని) ప్రత్యేకలక్షణములు గలవు. ప్రస్తుతము పూర్ణార్ధబిందు ప్రాసమనఁగా పూర్ణార్ధబిందు ప్రాసలు సాంకర్యము చెందినవన్న విపరీతార్థమువచ్చును. కొంతసందేహాము నకుఁగూడ తావుగలదు. నవీనవ్యాకరణపద నిర్వచనముల ననుసరించి, దీనిని సిద్ధసాధ్య బిందు ప్రాసమనిన శాస్త్రీయముగ నుండునని గోచరించినది. విద్వాంసులు దీనిని చర్చింతురు గాత !

7 ఇందు షట్ ప్రత్యయ ప్రస్తారము అక్కరలు మొదలగు ఛందశ్శాస్త్రవిషయము లేకాక, అలంకారశాస్త్రవిషయిక మగు దోషాధికారముకూడ వివరింపబడినది.

8 ఈగ్రంథమువలననే నలనాయక గణములు గీదియలు అక్కరలు మొదలగు ప్రాచీనాంధ్ర చ్ఛందోవిశేషములు చాలఁగా నెఱుకపడును.

ఈముద్రణములో నాంధ్రసాహిత్యపరిషత్తు ముద్రణములలోనున్న యనవసరభాగములు తొలగింపఁబడినవి. కొన్ని ప్రక్షిప్తములుగా చూపబడినవి.

గ్రంథాదిని 'శ్రీకాంతా' యనుపద్యమునకు ముందు 'శ్రీకరముగ' అనుపద్యముతో ప్రారంభముగు పదిపద్యములు అప్పకవికాలమునుండి "శ్రీకాంతాప్రియ" అని యీఛందము మొద లిడుచున్నదని వ్రాయుచుండగా నీపది పద్యముల నెవ్వరో చేర్చియుండుట తథ్యము. అదియునుగాక నొక్క ప్రతిలో నున్నవి కావున తొలగింపబడినవి.

గణాధిదేవతలు, ఫలములు మొదలగువిషయము తరువాతికవులు విశేషముగా ప్రపంచించిరి. ప్రాథమికగ్రంథములలో ఛందోవిషయమంతయు నెఱిగినతరువాతగాని యొఱుగ నావశ్యకము లేని యీవిషయమును కవి స్పృశించియుండడు. మఱియు నివి చాలప్రతులయందు కన్పట్టవు. భావిపరిశోధనకివి ప్రక్షిప్తములుగా చూపబడినవి.

యతులలో, భీమన పదియతులని చెప్పినవాక్యములోని వానికి లక్ష్యములు లేకపోవుటచే మేము సంప్రతించినప్రతులలో లేకపోవుటవలనను నిదియే చరిత్రానుకూలమగుటచేతను మూలమునుండి తొలగింపబడిప్రక్షిప్తమున జూపబడినవి.

పరివస్తుద్రణమున జూపిన కర్ణాటచ్ఛందస్సులసాద్యము మిందు తొలగింపబడినవి. దీనికి కారణ మాయాగ్రంథములలోని నేటిపాఠములకును కవిజనాశ్రయమున సంపాదకు లిచ్చిన పాఠములకును విశేషవ్యత్యాసము గానవచ్చుచున్నది. ఛందోంబుధి కవిరాజమార్గము మున్నగుగ్రంథములు సుపరిష్కృతములై యీతరువాత ముద్రితములగుటచే నవియే ప్రామాణికములు. ఇవి యన్నియు ప్రత్యేకము గ్రంథములుగ "ఛందస్సాద్యములను" పేర సంతరింపవలసియున్నది.

కీర్తిశేషులు శ్రీ వావిళ్ల రామస్వామిశాస్త్రులవారి స్వంత ప్రతియగు తాళపత్రగ్రంథమును శ్రీవావిళ్ల వేంకటేశ్వరశాస్త్రి గారు ముద్రింపదలచి సాపువ్రాసి సరిచూచియిచ్చుటకు శ్రీ చేకుమల్ల రాజగోపాలరావుగారి కిచ్చియుండిరి. కాని వారు చాల కాలమువఱకు దీనిని తమవద్ద నుంచుకొని గ్రంథము తిరిగి యీయలేదు. ఆపైని శ్రీవేంకటేశ్వరశాస్త్రిగారు కోర్టుమూలముగా, తమతండ్రిగారిప్రతిని వారివద్దనుండి బడసిరి. ఆప్రతియే యీముద్రణమున కాధారమైనది.

ఇట్టి యపూర్వగ్రంథమును నింత సుపరిష్కృతముగ ముద్రించిన శ్రీవావిళ్ల వేంకటేశ్వరశాస్త్రిగారి కాంధ్రవిద్వల్లోక మెంతయేని కృతజ్ఞతఁ జూపఁదగియున్నది.

ఈగ్రంథ మామూలాగ్రముగ నత్యంతశ్రద్ధతోఁ బరిశీలించిన విద్వాన్ శ్రీతిమ్మావర్ఝుల కోదండరామశాస్త్రిగారికి, వ్యాకరణశిరోమణి శ్రీకందాడై కృష్ణమాచార్యులవారికి నా కృతజ్ఞతాపందనములు. శ్రీవావిళ్ల వారింకను యిట్టి అపూర్వ లక్షణగ్రంథములను ప్రకటింతురుగాత!

మహాశివరాత్రి.
6-3-1951

ఇట్లు,
నిడుదవోలు వేంకటరావు, ఎమ్. ఏ.

విషయసూచిక

విషయము	పుట.
ఛందఃప్రశంస	2
కావ్యవిభాగము	4
పద్యవిభాగము	4
గురులఘువివేకము	4
గణస్వరూపము	5
వర్ణ్యః—	
స్వరవర్ణ్య	7
వర్ణవర్ణ్య	7
రసవర్ణ్య	7
ఎక్కటివర్ణ్య	8
ప్రాసములు:—	
సుకరప్రాసము	8
దుష్కరప్రాసము	8
ద్విప్రాసము	9
త్రిప్రాసము	9
అనుప్రాసము	9
అంత్యప్రాసము	9
వియతిచ్ఛందోఽధికారము:-	
శ్రీవృత్తము	12
శ్రీపెంపు	,,
వినయ	,,
బింబ	,,
సుకాంతి	13
సుందరి	13
ప్రగుణ	,,
అంబుజ	,,
విచిత్ర	14
తనుమధ్య	,,
సురలత	,,
విభూతి	,,
మదనవిలసిత	,,
కుమారవిలసిత	,,
సురుచిర	15
చిత్రపద	,,
మాణవక	,,
ప్రమాణీ	,,
సమానీ	,,
సింహశేఖా	,,
భుజగశిశు	,,
హాలముఖి	,,
ఉత్పుక	16
భద్రక	,,
యతిచ్ఛందోఽధికారము:—	
రుక్మవతీవృత్తము	17
మత్తా	18
మయూరసారి	,,

విషయము.	పుట
శుద్ధవరాటి	18
పణవ	,,
కాలినీ	,,
ఇంద్రవజ్ర	,,
ఉపేంద్రవజ	,,
రథోద్ధత	,,
చంద్రికా	,,
స్వాగత	19
కాంతా	,,
శ్యేనీ	,,
వాతోర్మీ	,,
తోధక	,,
భుజంగప్రయాత	,,
తోటక	,,
ఇంద్రవంశ	,,
వంశస్థ	,,
దృతవిలంబిత	20
తోదక	,,
ప్రగ్విణీ	,,
జలధరమాలా	,,
ప్రియంవదా	,,
ప్రమితాక్షర	,,
జలోద్ధతగతి	,,
విశ్వదేవీ	,,
ప్రహర్షిణీ	,,
రుచిర	21
మత్తమయూర	,,

విషయము.	పుట.
మంజుభాషిణీ	21
జలద	,,
ప్రభాత	,,
వసంతతిలక	,,
పరాజిత	,,
వనమయూర	22
ప్రహరణకలిత	,,
అసంబాధ	,,
భూసుత	,,
జలంధర	,,
సుందర	,,
మణిభూషణశ్రీ	23
అలసగతి	,,
మాలినీ	,,
సుకేసరము	,,
మనోజ్ఞ	,,
మణిగణనికరము	,,
హంసయానము	,,
పద్మ	24
ప్రియకాంత	,,
చంద్రశ్రీ	,,
మేదినీ	,,
పంచచామర	,,
మదనదర్ప	,,
శిఖరిణీ	25
సుగంధి	,,
హరిణీ	,,

విషయము.	పుట.
పాలాశదళ	25
మందాక్రాంత	,,
నర్కుట	,,
పృథ్వీ	,,
కుసుమితలతావేల్లిత	26
మత్తకోకిల	,,
అతివినయ	,,
త్వరితపదగతి	,,
శార్దూలవిక్రీడిత	,,
మేఘవిస్ఫూర్జిత	,,
తరలతర	,,
చంద్రకళా	,,
భూతిలక	27
శుభికా	,,
మత్తేభవిక్రీడిత	,,
ఉత్పలమాలా	,,
అంబురువా	,,
ఖచరప్లుత	28
ప్రభాకలిత	,,
స్రగ్ధరా	‘,
చంపకమాలా	,,
తాటీవిట	,,
వనమంజరీ	,,
మణిమాలా	29
మహాస్రగ్ధరా	,,
సుభద్రక	,,
మానినీ	,,

విషయము.	పుట.
తురగ	29
అశ్వలలిత	30
కవిరాజవిరాజిత	,,
సరసిజ	,,
క్రౌంచపద	,,
బంధుర	31
భాస్కరవిలసిత	,,
జలధరవ	,,
భుజంగవిజృంభిత	,,
మంగళమహాశ్రీ	32
ఉద్ధరమాలావృత్తాధికారము:-	
లయగ్రాహి	33
లయవిభాతి	,,
త్రిభఙ్గి	34
లయహారి	,,
దండకము	,,
అర్ధసమవృత్తాధికారము:—	
నారీప్లుతపా	37
రతిప్రియ	,,
అజితప్రతాప	,,
కోమలీ	,,
మనోహర	38
మణివితానకాంతి	,,
విషమవృత్తాధికారము:—	
అంగజాస్త్రీ	40
వారాంగి	,,
నదీప్రఘోష	,,

విషయము.	పుట.
శ్రీరమణ	41
శరభక్రీడ	,,
వీణారచన	42
రథగమన	,,
మణిదీపిక	43
ఉద్ధతసౌరభక	,,
జాత్యధికారము:—	
కందము	45
ఆర్య	46
గీతి, ఉపగీతి, ఉద్గీతి	,,
సీసములు:—	
ఉత్సాహ	47
అవకలిసీసము	48
ప్రాససీసము	49
అవకలివడిసీసము	,,
తరువోజ	50
ఎత్తుగీదియ	51
ద్రుగీదియ	,,
మేలనగీదియ	51
చేటగీదియ	52
ఆటవెలఁది	,,
అక్కరలు:—	
మహాక్కర	53
మధ్యాక్కర	,,
మధురాక్కర	,,
అంతరాక్కర	54
అల్పాక్కర	,,
ద్విపద	,,
త్రిపద	,,
చౌపద	55
షట్పద	,,
షట్పత్యాద్యధికారము:—	56. 57
దోషాధికారము	53-64
ప్రతీప్తములు	65

1

శ్రీ రేచనకృత

కవిజనాశ్రయము

సంజ్ఞాధికారము

→←

క. శ్రీకాంతాతిప్రియ వా
క్ప్రీకాంత జగత్త్ర యైకసేవితనుత వి
ద్యాకాంత దివ్య[1]కావ్యస
దేకాంత నితాంత కాంతి నీవుత మాకున్.

క. గురుయతి గణముల పాదాం
బురుహాంబుల కెఱఁగి సుకవిబుధజనముల నా
దరమునఁ దలఁచి తదాజ్ఞం
బరహితచరి[2]తుఁడు [3]జినేంద్ర పదభక్తి మెయిన్.

క. పరఁగిన విమలయశో భా
సురచరితుఁడు భీమనాగ్రసుతుఁ డఖిలకళా
పరిణతుఁ డయ్యనుభూసుర
వరప్రసాదోదితధ్వనివ శ్రీయుతుఁడై.

క. అసమానదానరవితన
య సమానోన్నతుఁడు వాచకాభరణుఁడు ప్ర

---

1 కాంత. 2 తుండు నాంధ్రపదభక్తి మెయిన్. 3 జితేంద్ర.
4 భాసుర.

ణ సమానమిత్రుఁ డీకృతి
కి సహాయుఁడుగా నుదాత్తకీర్తి ప్రీతిన్.

క. అనవద్యకావ్యలక్షణ
మొనరంగాఁ గవిజనాశ్రయుఁడు మల్లియరే
చన[1]సుకవి కవిజనాశ్రయ
మను ఛందము తెనుఁగు బాస నరుదుగఁ జెప్పెన్.

ఛందఃప్రశంస

*క. నెఱియంగా నీఛందము
తెఱఁ గెఱుఁగక కవితఁ [2]జెప్పు [3]ధృష్టాత్ముఁడు ద
బ్బఱి [4]చీకు చీకు గుఱ్ఱిమునఁ
[5]బఱపిన క్రియ నిఖిల హాస్యపదనిరతుఁ డగున్.

క. కడుఁ గవితామహిమకుఁ దివి
జెడుకవి కిచ్చదువు తెఱఁగెఱింగినఁగా కె
క్కడనుండి వచ్చు బెడఁ గడ
రెడు కబ్బము సెప్ప నురుపరిజ్ఞాన మిలన్.

---

1 దాను. 2 జెప్పఁ దివిరెడు కవి. 3 దీనాత్ముఁడు. 4 చీకటి గుఱ్ఱి మునుం. 5 బఱపెడి.

* నెఱియంగా నీఛందము
తెఱఁ గెఱుఁగక కవితఁ జెప్పఁ డివురునతఁడు ద
బ్బఱి చీకు చీకు గుఱ్ఱిమున
బఱపిన గతి నిఖిలహాస్య - పదనిరతుఁ డగున్.

(దబ్బఱి శబ్దము క్రింద—383 పుట.)

అచ్చుపాఠము. కాని సూ. ని ర వ సంపుటము, 233 పుటలో నైని శ. ర. పాఠమే యీయఁ బడినది. శ. ర. పాఠము అప్పకవీయపాఠము.

క. అతిశయముగఁ జెప్పిన స
త్కృతి కవుల కుదాత్త ఫలముఁకీర్తిగఁ జేయున్
మతి [1]నెఱుఁగక చెప్పిన దు
ష్కృతి కవుల కుదాత్త ఫలముఁగీర్తిని జెఱచున్.

క. [2]అమరఁగ వేల్పులచేఁ గ
బ్బము సెప్పియ కాదె వరముఁబడసిరి మును బా
ణ మయూఖాదులు సత్కా
వ్యము సెప్పినఁ బడయఁరానివస్తువు గలదే!

క. కమనీయ సమస్త కళా
[3]గమములకును జన్మభూమికావ్యము కావ్యా
గమవిదుఁడు సర్వవిదుఁ డని
సమయ చతుష్టయము నంఁగజదివిరి [4]మొదలన్.

క. [5]శ్రుతులును శ్రుత్యంతంబులు
సితయశ! సిద్ధాంతములును సిద్ధాంతములున్
ధీతిలో సమయచతుష్టయ
మత మిది శాస్త్రార్థ సరణిమల్లియ రేచా!

క. కావునఁ గవిత్వ తత్త్వము
భూవలయమునందుఁ దద్భవూజ్యం బని స
ద్భావమునఁ [6]జెప్పు కావ్యక
థావేదులు వొగడఁ గావ్యలక్షణము మహిన్.

---

1 వగపక. 2 ఇది 'సులసిత సమ్మతము'లోఁ జేర్చఁబడినది. 3 క్రమములకును. 4 సభలఁజ. 5 ఇది యచ్చు ప్రతిలోలేదు. ఒక వ్రాఁతప్రతియందు మాత్రము కనఁబడుచున్నది. 6 జెప్పెఁ గావ్య - అచ్చు ప్రతిపాఠము.

కావ్యవిభాగము

క. హృద్యానవద్యకావ్యము
గద్యము పద్య మని చెప్పఁగా ద్వివిధ మగున్
[1]గద్యం బపాదపదనిక
రద్యోతి తనవరసార్థరచనల [2]నెగడున్.

క. నాలుగు పాదంబులతో
నాలుగు ప్రావల్లి గూడినను బద్యము ప
ద్యాలియు నిరుతెఱఁగై చను
నోలిన వృత్తములు జాతులొనరం గృతులన్.

పద్యవిభాగము

క. కమనీయ వృత్తములు గణ
సమక నిబద్ధములు దేశజాతులు మాత్రా
సమక నిబద్ధమ్ములు [3]నో
క్కమాత్ర లఘువై ద్విమాత్రకము గురు వయ్యెన్.

గురులఘువివేకము

క. గురువ్రలు నిడుదలు జడ్డ
క్కరమ్ముల బొట్టుల పిఱుందగాకడ నూఁదిన య
క్కరములు, పెఱయవి లఘువులు
గురులఘువులు మూఁడు [4]గూడిగొనిన గణమయ్యెన్.

---

1 పద్యంబు పాద. 2 ఁ జెల్లున్. 3 నొక్కమాత్ర లఘువై ద్విమాత్ర గురువై నెగడున్. 4 చేసి.

క. నీచిత్తంబున మెత్తు స
దాచాయుల కనిన [1]మొదలొయవి గురువు లగున్
నీచిత్త [2]మిగ్రుచుఁ బ్రకట స
దాచాయుల కనినఁ బిఱిదొయవి లఘువు లగున్.

క. తరుణ తర శిశిరకిరసుకు
చిరరేఖా కార మగుచుఁ[3]జెలువలరిన వ్రాల్
గురువు; మఱి లఘువు నిశిత
స్మరశర[4]నిభ మైనవ్రాయిమల్లియ రేచా!

గణస్వరూపము

క. [5]పొనరఁగ మూఁడెడలను మొద
ల నడుమఁ దుదిఁ గదియఁగ గురులఘువులు నేతెం
చిన మభజసనయరతనా
[6]మ నిరూపిత గణము లయ్యొమల్లియ రేచా!

క. గురువులు మూఁడిడ మగణము
పరఁగంగా నాదిగురువుభగణం బయ్యెన్
సరి మధ్య గురువు జగణము
సరసగుణా! యంత్యగురువుసగణం బయ్యెన్.

క. లఘువులు మూఁడిడ నగణము
లఘు [7]వాదిని నుండెనేనిఱలి యగణ మగున్
లఘు మధ్యం బగు రగణము
లఘు పంత్యము తగణ మయ్యొలాలితకీర్తి!

---

1 ఁ బిఱిఁది యవి. 2 మెనయం. 3 జెలువుగ వ్రాయ్ 4 నిభ మగును వ్రాయ. 5 ఒనరఁగ. 6 మనుచుఁ జను నీగణాళి మల్లియరేచా! 7 వాద్యంబయ్యె నేని.

క. గగ మాయె రెండు గురువులు
సగణంబును నొక్కలఘువుసల మనఁ బరఁగున్
నగణము లఘువును నల మగు
నగణంబును నొక్కగురువునగ మనఁబరఁగున్.

క. పరువడి గురు, లఘు, లఘు గురు
గురులఘువులు గ, ల, వ, హ ములగును, మఱి దీర్ఘ
స్వరయుతమై యున్న గణా
ఖ్యరమును దద్గణము రెండుగా నెన్నఁబడున్.

క. భ ర త నగ సల సలంబులు
వరుసనె యియ్యాఱు నెన్నఁవాసవగణముల్
మరి న హాము లినగణంబులు
సరవిం దక్కినవి యొల్లఁజంద్రగణంబుల్.

క. అనుపము మగు నిగ్గణముల
వినుతశ్రుతి సుభగ లలితవృత్తంబులు ము
న్నొనరింతు వానిపై
వళ్లును ప్రాలును విశ్రమంబులుం దెలియంగన్.

క. విలసత్పాదాద్యక్షర
ములు వళ్లగు నా ద్వితీయయాములు ప్రావళ్లున్
నెలకొని తమతమ పాదం
బులయతిపై నన్నిపాదగములు వ్రాలమరున్.

వ. అందు వళ్లన్నవి స్వరవళ్లు, వర్ణవళ్లు, సరసవళ్లు, ఎక్కటివళ్లు నాఁ జతుర్విధంబు లయ్యె నందు స్వరవళ్లన్నవి.

స్వరవర్ణ

క. అ ఆ ఐ ఔ లకు మఱి
ఇ ఈ లు ఋ కారసహితమై ఏ లకు నౌ
ఉ ఊ ల్ ద మలో నొనరిన
ఒ ఓ లకు వర్ణ మన్నా యొన్నతచరితా!

క. స్వరగణము కకారాద్య
క్షరములతో సంధిఁ జేసి కదిసినచోఁ ద
త్స్వరము కొని చెప్పునది వ
ల్లరవిందజసదృశ! కవిజనాశ్రయ కృతులన్.

మఱి వర్ణవల్లన్నవి.

క. నిక్కువ [1]మయ్యొ వర్ణపు
నక్కరముల వల్లఁ నిల్వ నగు జ ఞ ణ న మల్
దిక్కుఁ బెఱి నాలుగింటను
తక్కరి సన్నిభుఁడ ! రేచ! ధీజన[2]వంద్యా!

మఱి సరసవల్లన్నవి.

క. అయహలు చ ఛ జ ఝ ష సలు
నయవినయాన్వితుఁడ! రేచనా! న ణ లు గుణ
ప్రియ! యివి యొండొంటికి ని
శ్చయముగ వల్లయ్యె సర్వశాస్త్ర విధిజ్ఞా!

క. వెలయఁ జ వర్గపునకు భూ
తలమున ళ ష స లవి వల్లఁ గదా మగునని ని

---

1 మయ్యొక్. 2 వినుతా!

శ్చలమతి మల్లియరేచన
సలలితముగఁ జెప్పు పూర్వశాస్త్రోక్తవిధిన్.
మఱి యొక్కటి వక్కాణించెదను.

క. ధర జ ఋ లను నీరెండ
ఱరములు విన్నయది లేమ గ కబ్బము మొదల
మ ర వ ఱి ల లు నానేన
క్కారములు తమతమకె వళ్లు గ కమలాధీశా!

ప్రాసములు

క. భాసురము లగుచు సుకర
ప్రాసాను ప్రాసదుష్కర గ ప్రాసాంత్య
ప్రాసద్వి ప్రాసత్రి
ప్రాసము లన షడ్విధములఁ గ బరఁగును గృతులన్.

వ. అందు సుకరప్రాసం బన్నది సులభాక్షరంబులు ప్రాసంబిడి చెప్పునది.

క. పరమోపకార ధరణీ
సురపరసురభూజ సుగుణసుందర తరుణీ
స్మరనిభ సుకరప్రాసం
బరుదుగఁ గృతులందు నొప్పు గ నభినుతచరితా!

వ. దుష్కరప్రాసం బన్నది విషమాక్షరంబులు ప్రాసంబడి చెప్పునది.

క. స్వాకాంతా సమయోషి దు
రాకృతరతి చిహ్నదుష్క గ రప్రాసం బా

విఁ క్పత మగు నిట్లు సుపు
త్రఁ కులదీపక యనంగఁ ఁ దగుచు మహాత్మా!

వ. మఱి ద్విప్రాసం బనిన రెండక్షరములు ప్రాసం బిడి చెప్పునది.

ఈ. దోసంబు లేక వస్తు ని
వాసంబై వెలయఁ జెప్ప ఁ వలయును ద్వంద్వ
ప్రాసం బుచితాక్షర వి
న్యాసంబుగఁ గృతుల రేచ! ఁ నయత త్వ నిధీ!

వ. మఱి త్రిప్రాసం బన మూఁడక్షరములు ప్రాసంబిడి చెప్పునది.

క. దానమున సత్యమున నభి
మానమునం బోల్ప నీస ఁ మానము ధరణిం
గాన మనం ద్రిప్రాసము
దాన మనోహర మగును బు ఁ ధస్తుతచరితా!

వ. మఱి యనుప్రాసం బన్నది ప్రాసాక్షరంబు పెక్కెడల నిడి చెప్పునది.

క. విత్రస్తాఘ పవిత్ర చ
రిత్ర జితత్రిదశవర ధరిత్రీసుత స
న్మిత్రాం బుజ మిత్రగుణా
మత్ర యనుప్రాస మిదియఁ మల్లియ రేచా!

వ. మఱి యంత్యప్రాసం బన్నది మొదటి పాదము కడపటి యక్షరంబు నాలుగుపాదంబుల కడపట నిడి చెప్పునది.

క. జననుత భీమతనూజా!
సునయార్పిత విభవతేజ ఁ సుభగమనోజా !

వినుత విశిష్ట సమాజా!
యన నంత్యప్రాస మగు న। హార్వతి తేజా!

క. విశ్రాంతి, విరతి, విశ్రమ
విశ్రామ, విరామ, విరమ, । విరమణ లనఁగా
విశ్రుత మగు యతి కృతి కధి
కశ్రావ్యంబై బెడంగు । గా నిడవలయున్.

క. [2]హిమకర కర[3] వైశ్వానర[3]
[4]సముద్ర [5]బాణ [6]ర్తు ముని[7] భు । జంగమ[8] నందా[9]
ద్యమితగణోక్తి సంజ్ఞా
క్రమ మెఱుఁగఁగ వలయు నెన్నఁ । గాఁ దగు నెడలన్.

క. సంగతముగ నానావిధ
భంగిన యతిభంగ శబ్దభంగ చ్ఛందో
భంగాది దోషరహిత మ
నం గబ్బము సెప్పరేని । నగుదురు గవులున్.

ఇది శ్రీవాదీంద్రచూడామణి చరణ సరసీరుహ మధుకరాయ మాణ కవిజనాశ్రయ శ్రావకాభరణ విరచితంబైన కవిజనాశ్రయమున సంజ్ఞాధికారము.

కవిజనాశ్రయము

వియతిచ్ఛందోఽధికారము.

క. పరమాత్మ ముఖారుణసర
సిరుహ వినిర్గత సమస్తసిద్ధాక్షర పం
క్తి రసావహ మృదుపద సుం
దరతరకృతిరచన లీవ్రుతను దయ మాకున్.

క. సమవృత్తములఁ జతుష్పా
దముల నొకయక్షరము మొదలుగతలఁపఁగ నెక్కు
క్రమగణిత వృత్తములకును
సమమై చను నిరువదా ఱుఛ్ఛందములందున్.

వ. ఉక్త, అత్యుక్త, మధ్యమ, ప్రతిష్ఠ, సుప్రతిష్ఠ, గాయత్రి, ఉష్ణిక్ అనుష్టుప్, బృహతి, పంక్తి, త్రిష్టుప్, జగతి, అతి జగతి, శక్వరి, అతిశక్వరి, అష్టి, అత్యష్టి, ధృతి, అతిధృతి, కృతి, ప్రకృతి, ఆకృతి, వికృతి, సంకృతి, అభికృతి, ఉత్కృతి, అన నిట్లు సమవృత్తంబులను నుత్తమరత్నంబులు పుట్ట నాకరంబైన సాగరవేలయుంబోలె నొప్పుచున్న యీయిరువ దాఱుఛందంబుల వేఱువేఱ నెఱింగించెద.

1 ఉక్తాచ్ఛందంబునకు నొకయక్షరంబు పాదంబుగా రెండు వృత్తంబులు పుట్టె నందు శ్రీ యనువృత్తము.

శ్రీ
శ్రీ
ప్రోన్
యున్

2 అత్యుక్తాచ్ఛందంబున రెండక్షరంబులు పాదంబులుగా నాలుగువృత్తంబులు పుట్టు. అందు.

శ్రీ పెంపువృత్తము. శ్రీ పెం
పోపున్
బ్రాపున్
గాపున్

3 మధ్యమాచ్ఛందంబునకు మూఁడక్షరంబులు పాదంబులుగా నెనిమిదివృత్తంబులు పుట్టు. అందు.

వినయమనువృత్తము. వినయం
బునయం
బునయ
జూనకున్

4 ప్రతిష్టాఛందంబునకు నాలుగక్షరంబులు పాదంబులుగా బహునానువృత్తంబులు పుట్టు. అందు.

బింబమను వృత్తము. పంబిభకా
రంబుగకా

రంబునుగా
బింబమగున్

సుకాంతి యను వృత్తము. జకారమున్
గకారమున్
సుకాంతికో
ప్పకుండునే

ఓ సుప్రతిష్టాఛందంబున నైదక్షరంబులు పాదంబులుగా ముప్పదిరెండువృత్తములు పుట్టు. అందు.

సుందరి వృత్తము. చెంది భకారం
బొంద గగంబుల్
సుందరి యన్పే
రందురు సూరుల్

ప్రగుణవృత్తము. సగణంబొందన్
గగముంజెంపన్
ప్రగుణంబన్పే
రగునీధాత్రిన్

ఆంబుజవృత్తము. ఇంబుల భకా
రంబునులం
బుంబొనలఁగా
నంబుజమగున్

క. ఛందోదేవత సజ్జన
వందిత గాయత్రి మధురవచనామృతని
ష్యందంబు మస్తుఖేందువు
నం దొందించునదిగాత మానందమునన్.

6 గాయత్రీఛందంబునకు నాఱక్షరంబులు పాదంబుగా ఱరి వృత్తములు పుట్టి అందు.

విచిత్రవృత్తము. యయంబుల్ విచిత్రా
హ్వాయంబయ్యెఁ ధాత్రిన్

తనుమధ్యావృత్తము. ఎంచం దయములాప్తి
పించున్ దనుమధ్యన్

సురలతావృత్తము. పరగనయంబుల్
సురలతకొప్పున్

7 ఉష్ణిక్ఛందంబునకు నేడక్షరములు పాదంబుగా గతిరా వృత్తంబులు పుట్టి అందు.

విభూతివృత్తము. శ్రీఫలావిభూతియా
రేఫపై జగంబుగాన్

మదనవిలసితవృత్తము మదనవిలసితం
బుదితననగలన్

కుమారవిలసితవృత్తము. కుమారవిలసితం
బు మాజనగలన్‌ప

సుకుచిర వృత్తము. భాసురభసగల్ రే
చా! సురుచిర మయ్యెన్

8 అనుష్టుపు ఛందంబున కెనిమిది యక్షరంబులు పాదంబుగా
తొగిన వృత్తములు పుట్టు అందు

విద్యున్మాలా వృత్తము ఉద్యన్మాగాయుక్తం బైనన్
విద్యున్మాలావృత్తం బయ్యెన్

చిత్రపదవృత్తము సద్విధిఁ జిత్రపదంబౌ
భద్వ్యయగద్వ్యయ మెప్పన్

మాణవకవృత్తము మాణవకాఖ్యం బగున
క్షీణభతంబుల్ లగముల్

ప్రమాణీవృత్తము అగుం జకార రేఫలుఁ
లగంబులుం బ్రమాణికిన్

సమానీవృత్తము ఇంబుగారజంబు వకా
రంబుగా సమాని యగున్

సింహరేఖావృత్తము శ్రీరజంబుపై గగంబుఁ
చేరసింహరేఖ యయ్యెన్

9 బృహతీఛందంబున తొమ్మిది యక్షరంబులు పాదంబుగా
గొని వృత్తంబులు పుట్టు అందము.

భుజగశిశుతవృత్తము భుజగ శిశురుతమన్నే
ర్మిజమగు ననయముతాన్

హాలముఖీవృత్తము చిత్తజోపమహాలముఖీ
వృత్త మయ్యెను రనసలన్

ఉత్సకవృత్తము

సుందరమై బభరంబు లిం
పొందిన నుత్సకమై చనున్

భద్రకవృత్తము

విద్రుతాఘు రనరంబులుఁ
భద్రకం బగుధరిత్రిపై

ఇది శ్రీవాదీంద్రచూడామణి చరణసరసీరుహామధుక రాయమాన కవిజనాశ్రయప్రకాభరణాంక విరచితంబైన కవిజనాశ్రయంబను ఛందంబునందు వియతిచ్ఛందోధికారము.

కవిజనాశ్రయము

యతిచ్ఛందోఽధికారము

క. మందరగిరినిభుఁ డఖిల
చ్ఛందోర్ణవపారగుండు ఁ సత్కవి సయతి
చ్ఛందోలక్షణమందం
బొందంగాఁ గవిజనాశ్రయుం డొనరించున్.

క. వెలయ నిటఁ బట్టి వళు లిడ
వలయును, విశ్రమము నిలుపఁవలయును గబ్బం
బులఁ గావున నే నెయ్యెడ
నిలిపితి నయ్యెడ నెఱింగి ఁ నిలుపుఁడు వానిన్.

క. వృత్తములకుఁ దగుపేళ్లును
వృత్తగణాక్షరము లెడను ఁ విశ్రామంబుల్
వృత్తార్థమునన చెప్పుదు
వృత్తసమూహజ్ఞు లెల్ల ఁ వేడుకఁ బొగడన్.

10 పద్యోచ్ఛందంబునకుఁ బదియక్షరంబులు పాదంబుగా
నంతర వృత్తంబులు పుట్టు. అందుఁ—

రుగ్మవతీవృత్తము.

వాగ్మి! భయప్రవ్యక్తిసగంబుల్
రుగ్మవతీ సూద్రూపక మయ్యెన్.

మత్తావృత్తము. మత్తావృత్తం బరుగ మభసంబు
దత్తేజస్వీ! గయుతముగాఁగన్.

మయూరసారివృత్తము. పన్నుగా రజంబులపై రగంబుల్
సన్నుతా! మయూరసారిఁ జెప్పున్.

[1]శుద్ధవరాటీవృత్తము. [2]సంబుద్ధిక్ మసజంబులతోఁ గకా
రంబై శుద్ధవరాటినఁ జనున్.

పణవవృత్తము. యత్నంబై మనయుగముల్ వాక్పతి
పత్నీవల్లభ! గ పణవం బయ్యెన్.

11 త్రిష్టుప్ఛందంబునకుఁ బదునొకండక్షరములు పాదంబుగా
నంతర వృత్తంబులు పుట్టె. అందు—

శాలినీవృత్తము. [3]వంద్యశ్రీ సంసేవ్యావక్షా! మతాగా
నింద్యంబైనఁ శాలినీనామమయ్యెన్.

ఇంద్రవజ్రావృత్తము. ఇత్తాజగాసంగతి గ నింద్రవజ్రా
వృత్తంబగున్ సన్నుతావృత్తరేచా!

ఉపేంద్రవజ్రావృత్తము. [4]జపాభ్యరేచా! జతాజల్గగంబీ
యుపేంద్రవజ్రాఖ్యముఁనొప్పుఁజెప్పన్.

రథోద్ధత వృత్తము. నంబితప్రియ! రనంబుపై రవం
బొందివచ్చిన రథోద్ధతం బగున్.

చంద్రికా వృత్తము. ననరవము విన మ్రవిద్విషా!
జినమతహిత! గ చెప్పుఁ జంద్రికన్.

---

1 శుద్ధవిరాటీ. 2 సంబుద్ధీ. 3 పద్యశ్రీసంసేవితాభ్యభా మతాగా వేద్యం బైనఁ శాలినీవృత్తమయ్యెన్. 4 సపద్మపద్మా!

స్వాగత వృత్తము. స్వాగతంబగు లఘద్వయలక్ష్మీ
భాగభోగి! రనభల్ గగయుక్తిన్.

కాంతా వృత్తము. సాధ్రప్రభవాద్య! తాజావము లా
కారస్మర! పొందినఁ గాంత యగున్.

శ్యేనీ వృత్తము. శ్యేనికిఁ రజంబు, చెందఁగా రసం
బానతారి! పొందుఁనంద మొందఁగాన్.

వాతోర్మి వృత్తము. వాసశ్రీవల్లభ! వాతోర్మికి నాఁన్.
ధారంబయ్యెఁమభతంబుల్ లగ.ము

[1]తోధకవృత్తము. శ్రీయుత! భద్రయ, సేవ్యగగంబుల్
తోయజలోచన!, తోధకమయ్యెన్.

12 జగతీఛందంబుననుఁ బండ్రెండక్షరంబులు పాదంబుగా
రచింప వృత్తంబులు పుట్టు. అందు.

భుజంగప్రయాతవృత్తము. జగద్ధీతకీర్తి! భుజంగప్రయాతం
బగుఁ దేవనా! యవ్యయవ్యంద్య
మైనన్.

తోటకవృత్తము. తుదిదాఁకసకారచతుష్కముగా
విదితంబుగఁ దోటకవృత్త మగున్.

ఇంద్రవంశవృత్తము. [2]సన్మానదానా! తతజంబు రేఫతో
విన్మింద్రవంశాహ్వాయవృత్తమైచనున్

వంశస్థవృత్తము. సముజ్జ్వలాంగా! జతజంబు రేఫతో
సమవ్వవంశస్థమహ్వాయంబగున్.

---

1 తోదక-పా. దోధకమని కొందఱుదురు. 2 సన్మానదాని.

ద్రుతవిలంబితవృత్తము. ద్రుతవిలంబిత।దుష్కర వృత్త మ
ప్రతిముఁయ్యె నొభారగణంబులన్.

[1]తోదకవృత్తము. జలరుహావక్త్ర! నొజాయగణంబుల్
వెలయఁగఁ దోదక।వృత్తముఁజెప్పున్.

ప్రగ్విణీవృత్తము. వాగ్వధూవల్లభా!। వార్ధిరేఫావళిన్
ప్రగ్విణీవృత్తవి।శ్రామముల్ థాత్రియై.

జలధరమాలావృత్తము. మారాకారా! జలధర।మాలా వృత్తా
కారంబయ్యెఁ మభసమ।కల్పంబైనన్.

[2]ప్రియంవదావృత్తము. నయుతమై నెగడి।నం బ్రియంవదా
హ్వాయమగుఁ భజర।వర్గమిమ్మహిన్.

ప్రమితాక్షరవృత్తము. [3]అమరంగఁ జేయు సజ।సావళితోఁ
బ్రమితాక్షరాఖ్యము నొపారగుణా.

జలోద్ధతగతివృత్తము. జలోద్ధతగతిఁ । జసంబుల జసం
బులొందియెఁగిం।పు [4]భూజననుతా!

విశ్వదేవీవృత్తము.

విద్వద్వంద్యోద్యద్వృత్త! । విన్మద్వ్యయంబుఁ
యద్వంద్వంబుఁ గావించు । నవ్విశ్వదేవిన్.

13 అతిజగతీఛందంబునకుఁ బదుమూఁడక్షరంబులు పాదంబుగా
నగ్గి వృత్తంబులు పుట్టు. అందు.

ప్రహర్షిణీవృత్తము. [5]నీతిజ్ఞస్తుత ధరణిఁ బ్రహర్షిణీవి
ఖ్యాతంబుల్ మనజరఁగంబులంబుజాస్యా!

---

1 రోదక. 2 ప్రియంవరా. 3 అమరంగఁజెప్పు... యీ ప్ర...
4 భోజవినుతా. 5 నీతిజ్ఞోద్ధర.

రుచిరవృత్తము.

అనంగసన్నిభ ! రుచిరాహ్వాయం బగుఁ
ఘనంబుగా జభసజగంబు లొందినన్.

మత్తమయూరవృత్తము.

అస్వీతోద్యద్వాజ్ఞిలాయా ! మత్తమయూరం
బన్వృత్తం బయ్యెఁ మతాయంబుల్ సగయుక్తిన్.

మంజుభాషిణీవృత్తము.

జగదేకమిత్ర ! సజసంబుపై జగం
బగుమంజుభాషిణికి నంద మొందఁగాన్.

జలదవృత్తము.

ఆభరనంబుపై భగురవైనఁ గవీం
ద్రాభరణీయమాన ! జలోదాఖ్య మగున్.

ప్రభాతవృత్తము.

మొనసినజారగములు సనం బ్రభాతం
బనియొడువృత్త మనంగసన్నిభాంగా !

14 శక్వరీఛందంబునకుఁ బదునాలు గక్షరంబులు పాదంబుగా
గలవేర్వేర వృత్తంబులు పుట్టు. అందు.

వసంతతిలకవృత్తము.

సారంబుగాఁ దభజజంబు వసంతరాజా
కారా ! వసంతతిలకం బగు గాయుతంబై.

పరాజితవృత్తము.

ననరసలగములు మోనంగినసద్యశో

ధన! వినుము పరాభూతం బగు రేచనా!
వనమయూరవృత్తము.
నందితగుణా! భజసానంబులు గగం బిం
పొందిచనంగా వనమయూర మగుంబేర్మిన్.

ప్రహరణకలితవృత్తము.
ప్రహరణకుశలా! గ ప్రహరణకలిత
సహజము లనంగాఁ గ జను ననభనవల్.

అసంభ్రాధవృత్తము.
[1]సారప్రజ్ఞాంభోనిధిపురుష! యసంబాధా
కారాస్వీతంబై చను మతనసగాయుగ్మిన్.

భూనుతవృత్తము.
శ్రీనివాస! రనభావలిగజెంది గగంబుల్
భూనుతంబుగ నొడంబడి గ భూనుతమయ్యెన్.

జలంధరవృత్తము.
వ్రాలిభకారమునుం భభజవంబులతో
లాలితకీర్తి! దిశాయతిజలంధరయా.

సుందరవృత్తము. సుందరరూపసమేత! గసుందరవృత్తమిం
పొందుచు భారసవంబులొంది చెడం
గనున్.

15 అతిశక్వరీఛందంబునకుం బదునైదక్షరంబులు పాదంబుగా
3202 వృత్తంబులు పుట్టు. అందు.

---

1 సారప్రాగంభోనిధి.

మణిభూషణశ్రీవృత్తము.

శ్రవకాభరణ! శుభ్రయశా! మణిభూషణ
శ్రీవెలుంగురనభారవిశేషగణంబులన్.

అలసగతివృత్తము.

[1]పొలసి నసనంబు భయమ్ము వెలయంగా నిం
దలసగతి యంచుఁ గృతియందు నతి బొందున్.

మాలిని.

నసమయయయుతంబై నాగవిశ్రాంతమై యి
ట్లనుపమగుణ! మాలిన్యాహ్వయంబయ్యెధాత్రిన్.

సుకేసరము.

హరినిభమూర్తి! సత్కవిజనాశ్రయా! సుకే
సరమగుదిగ్యతిన్న జభరంబు రేఫతోన్.

మనోజ్ఞ.

నజజభర ప్రకరంబునన్నిధివిశ్రమం
బజితమనోజ్ఞమగుఁ నయంబొనగూడగాన్.

మణిగణనికరము.

మనులఘుగురుకమురమణిగణనికరం
బనఁ జనునెనిమిదియగునెడ యతిగాన్.

హంసయానము.

ఆనతారిరేచ !హంసయానకొప్పుఁగుంజర
స్థానవిశ్రమంబుగా రజద్వయంబు రేఫతో.

---

1 మొలచి

16 అష్టిఛందంబునకుఁ బదియాఱు అక్షరంబులు పాదంబుగా ౬౫౫౩౬ వృత్తంబులు పుట్టె. అందు.

పద్మవృత్తము.

నభజజంబులు జగంబుఁ బోనంగి యతుల్దిశా
ప్రభవమై కవిజనాశ్రయ! పద్మ మనం జనున్.

ప్రియకాంతావృత్తము.

నయనయసంబుల్ గురువు పేనంగం బ్రియకాంతా
హ్వాయ మగు శిష్టామరతరువా! దిగ్యతి నైనన్.

చంద్రశ్రీవృత్తము.

కవీంద్రేంద్రధ్వజా! యమన సరగప్రాప్తమైనన్
గవీంద్రుల్ చంద్ర శ్రీయనిరి యతిగా రుద్రసంఖ్యన్.

మేదినీవృత్తము.

నజభజముల్ రగంబులఁ బోనంగి దిగ్విరామ
ప్రజనికలొప్పు మేదినికిఁ బంకజోపమాస్యా!

[1]పంచచామరవృత్తము.

జరల్ జరల్ జగంబుఁగూడ జాలిరేచనా! నిధి
స్ఫురద్విరామమైధరిత్రిఁ బొల్చుఁబంచచామరన్.

మదనదర్పవృత్తము.

శ్రీభసజరజల్గయుక్తిఁ జెంది వచ్చినం గుమా
రాభ! మదనదర్పమగ్యె నబ్జభూవిరామమై.

---

1 కనద్యశా! జరంబుతోజ కారముల్ రజంబులున్
జనన్ గకారయుక్తిఁ బంచ చామరం బగున్ ధరన్.

17 అత్యష్టిచ్ఛందంబునకుఁ బదియేడక్షరంబులు పాదంబుగా ౧౩౧౦౭౨ వృత్తంబులు పుట్టు. అందు.

శిఖరిణీవృత్తము.

పురారాతిస్ఫూర్తి! యమనసభవంబుల్ పెనఁగి సుం
దరంబైన రేచా! శిఖరిణి యగున్ రుద్రాదశయతిన్.

సుగంధివృత్తము.

భాసురంబుగా రజవ్యయంబుపై రవంబు గూడఁగా
నాసుగంధికిన్ దిశావిరామమంచితంబగున్ ధరన్.

హారిణీవృత్తము

నసమరసవ్రోక్తంబై రుద్రనవ్యవిరామ మిం
పెసఁగహారిణీవృత్తంబయ్యెన్ గవీంద్రజనాశ్రయా!

పాలాశదళవృత్తము.

కదియఁగ ననన నగగములకును బాలా
శదళమనఁజనునది దశమయతియుఁగాఁగన్.

మందాక్రాంతావృత్తము.

కాంతాకాంతా! మభనతతగాకాంతి సంక్రాంతిమందా
క్రాంతం బన్పేర మురుదశమాశ్రాంత విశ్రాంతమైనన్.

నర్కుటవృత్తము.

నజభజజల్ వకారము పోనంగిన నర్కుటకం
బజితగుణాన్వితా! యతిదిశాన్వితమై పరఁగున్.

పృథ్వీవృత్తము.

ప్రియం బగుచు రుద్రవిశ్రమము గ పృథ్వీకాసంజ్ఞకా

హ్వాయంబగుజసంబుతోజసయుగవంబులుగూడినన్.

18 ధృతిచ్ఛందంబునకుఁ బదునెనిమిది యక్షరంబులు పాదంబుగా అఱఁగరర వృత్తంబులు పుట్టు. అందు.

కుసుమితలతావేల్లితవృత్తము.

అశ్రాంతత్యాగాన్విత! మతనయాయంబులఁ రుద్ర సంఖ్యా
విశ్రాంతంబైనఁ గుసుమితలతావేల్లితా వృత్తమయ్యెన్.

మత్తకోకిలవృత్తము.

శ్రావకాభరణాంక! విరసాజాభ రేఫలదిగ్వారా
మావహంబుగ మత్తకోకిల యంద్రు దీనిఁ గవీశ్వరుల్.

అతివినయవృత్తము.

ననలుగలయఁగ ననలనసయుతములగుచుఁ
దనరు నతివినయ యిదిదశయతిగఁగృతులన్.

త్వరితపదగతివృత్తము.

సరసిరుహభవసవృశోచతుర! ననసకాయల్
త్వరితపదగతి కమరు దశమయతియుఁగాఁగన్.

19 అతిధృతిచ్ఛందంబునకుఁ బందొమ్మిదియక్షరంబులు పాదంబులుగా సఁజరఁబరర వృత్తంబులు పుట్టు. అందు.

శార్దూలవిక్రీడితవృత్తము.

సారాచారవిశారదా! యినయతిఁగశార్దూల విక్రీడితా
కారంబైమసజమ్ములిమ్ముగ సతాగప్రాప్తమై చెల్వగున్.

మేఘవిస్ఫూర్జితవృత్తము.

మృగేంద్రోద్యచ్ఛాత్రా! యమనసములఁగమేఘవిస్ఫూర్జితాఖ్యం
బగునీఁదన్ రాగంబొడఁబడిన సూరకాంకవిశ్రాంతమైనన్.

తరలవృత్తము.

ప్రవర రుద్రవిరామయుక్తి నభంబులుఁ రసజాగముల్ :
గజిజనాశ్రయ! పొంది యందముగా మహిఁ దరలంబగున్.

చంద్రకళావృత్తము.

శ్రావకాభరణాంక! దిశావిశ్రామముతోడ రసాతముల్
జాపిలగ్నగకారయుతంబై చంద్రకళాహ్వయమై చనున్.

భూతిలకవృత్తము.

భారసజాగగణంబులఁ గుచభారనమ్రవధూముఖాం
భోరుహభాస్కర! రుద్రయుగ్యతిఁగబూని భూతిలకం బగున్.

శుభికావృత్తము.

సూరిస్తుత్యా! మభననవిలసితసూర్యయతిఁ శుభికా
కారంబై యొల్లకృతుల వెలయును గల్పితభాగలచేన్.

20 కృతిచ్ఛందంబున కిరువదియక్షరంబులు పాదంబుగా
నంరరాశిఁ వృత్తంబులు పుట్టు. అందు.

మత్తేభవిక్రీడితవృత్తము.

స్మయదూరా! విలసత్ర్రయోదశయతిఁగమత్తేభవిక్రీడితా
హ్వయమయ్యెఁ సభరంబులుఁ నమయవగవ్రాతంబులుఁ గూడి

ఉత్పలామాలావృత్తము.

భానుసమాన! విన్భరనభారలగంబులఁ గూడి విశ్రమ
స్థానమునందుఁ పద్మజయుగతంబుగ నుత్పలమాలయై చనున్.

అంబురుహావృత్తము.

శ్రీరమణీప్రియ! మల్లియరేచ! విశిష్టకల్పమహీజ! భా-

భారసవంబుల నంబుజహితం బగు భానువిశ్రమయుక్తమై.

ఖచరప్లుతవృత్తము.

అమితసాహస! రుద్రవిరామాయత్తము లైననభామసా
వము లగుచు ఖచరప్లుతనామవ్యక్తినియుక్తసమేతమై.

ప్రభాకలితవృత్తము.

వెలయు నజాభరసంబులు రవివిశ్రమంబులునుం బ్రభా
కలితకు నొప్పు నగణ్యపుణ్యలోకంబుమీఁద ధరన్ గృతిన్.

21 ప్రకృతిచ్ఛందంబునకిరువదియొక్క యక్షరంబులు పాదంబుగా
२०९७१५२ వృత్తంబులు పుట్టె. అందు.

స్రగ్ధరావృత్తము.

శ్రీమన్మూర్తీ! మరా రాశ్రితరభనయయా సేవ్యమై సానుమద్వి
శ్రామంబై సానుమద్విశ్రమమునమరఁగా స్రగ్ధరావృత్తమయ్యెన్

చంపకమాలావృత్తము.

నజభజజల్ జరేఫలు పెనంగి దిశాయతితోడఁ గూడిన
[1]త్రిజగదభిస్తుతా! బుధనిధీ! విను చంపకమాలమై చనున్.

[2]లాటీవిటవృత్తము.

ససమాతయంబులు సూర్యయతి శ్రవ్యంబై లాటీవిటవృత్తం
బసమానయశా! నుతమానగుణా యాశ్చర్యాన్వీతంబగు ధాత్రిన్

వనమంజరీవృత్తము.

నయుతజకారచతుష్కభరేఫగణాత్రయోదశవిశ్రమా
శ్రయమగు నవ్వనమంజరి రేచన! సర్వశాస్త్రవిశారదా!

---

1 త్రిజగదభీష్టదా! 2 లాటవిట.

మణిమాలావృత్తము.

కదియఁగ మూఁడుసజములఁ సకారయుతమై దిశాశ్యయతిగా.
మదనానుకారి! నిఖిలాగమజ్ఞ! మణిమాలయండ్రు సుకవుల్.

22 ఆకృతిచ్ఛందంబున కిరువదిరెండక్షరంబులు పాదంబుగా
రఁగరఁరఁరఁ

అశ్వలలితవృత్తము.

నజగణములఁ భజద్వయముతోఁ బె
నంగిభవయుక్తమై ధరణీసూ
ర్యజ మగువిశ్రమం బమరియున్నఁ
నశ్వలలిత మ్మగున్ గుణనిధీ!

కవిరాజవిరాజితవృత్తము.

క్రమమున నొక్క నాకారము నాఱు జ
కారములుం బరంగగంగ వకా
రమును నొడంబడిరా గవిరాజ వి
రాజిత మన్నది గ కామనిభా!

21 సంకృతిచ్ఛందంబున కిరువదినాలుగక్షరంబులు పాదంబుగా గఁ22 వృత్తంబులు పుట్టె. అందు.

సరసిజవృత్తము.

మారాకారా! చాయచరిత్రా!గ
మతయనననసగ మహీ యతి రచనఁ
సారం బైనఁ సూరికవీంద్రుల్గ
సరసిజ మని వినఁగ జదివిరి సభలన్.

క్రౌంచపదవృత్తము.

పంచశరాభా! సంచితపుణ్యా!గ
భమసభననయాపరిమిత మైనఁ,
గ్రౌంచపదాఖ్యం బంచిత మయ్యెఁగ
గ్రమ యతి దశవసుకలితముగాఁగన్.

25 అభికృతిచ్ఛందంబున కిరువదియైదక్షరంబులు పాదంబుగా ౩౩౫౫౪౪౩౨ వృత్తంబులు పుట్టె. అందు.

బంధురవృత్తము.

అమరఁగ ననననసభభభగయుతంబై తిథి విశ్రమ మొంది చనఁ బ్రముదితకువలయ! పరహితచరితా! బంధుర మన్నది వృత్త మగున్.

భాస్కరవిలసితవృత్తము.

భాస్కరసదృశసముజ్జ్వలతేజా!
భాసురభనజయభననసగంబుల్
భాస్కరవిరమణబంధుర మైనన్
భాస్కరవిలసిత మనిరి కవీంద్రుల్.

జలదరవవృత్తము.

నన నన సనలు నసల నొడఁబిడి
నయవినయనిధి! వినుము రే
చన! మను యతిని నిలుపఁగ మహిని
జలదరవ మగుగురువుతోన్.

26 [1]ఉత్కృతిచ్ఛందంబున కిరువదాఱక్షరంబులు పాదంబుగా ౬౭౧౦౮౮౬౪ వృత్తంబులు పుట్టె. అందు.

భుజంగవిజృంభితవృత్తము.

[2]ధీరాసారతోఽదారత్వస్థిరగుణా! వసు
దశమయతిన్ భుజంగవిజృంభితా

---

1 వ్యుత్కృతి 2 ధీరాధారతోఽదారత్వాద్వృత.

కారం బారంగా దోచుగ సంగతమమతన
ననరసుకారమై పయుతంబుగాన్.

మంగళమహాశ్రీవృత్తము.

శ్రీమహిత! లోకహిత! శి ష్టజనసేవిత!
విశేషగుణ! మంగళమహాశ్రీ
[1]నామ మగు నబ్జభజసానంబుల కడక
భజసానంబులు గగంబులు పెనంగన్.

క. కమనీయం బగు నీక్రియ
సమవృత్తము లిరువదాఱుఛందంబులనీ
క్రమమున మల్లియ రేచన
రమణీ[2]రమణీయరమణగమణుఁడు చెప్పెన్.

చ. ఒగిఁబదుమూఁడుకోటులును శి నొప్పుగ నల్వదిరెండు లక్ష
లుక, దగఁబదియేడువేలు విదితంబుగఁదానట నేడు నూ
టిపై, నగణితవైభవా! యిరువ శి దాఱగుసంఖ్యఁ జెలంగి
యొప్పెడుక, సగుణితయిర్వదాఱునగుఛందములక సము
పాదవృత్తములల్.

గద్యము. ఇది వాదీంద్రచూడామణిచరణసరసీరుహామధుక
రాయమానకవిజనాశ్రయ శ్రావకాభరణాంకవిరచితం బైన
కవిజనాశ్రయంబను ఛందంబునందు యతిచ్ఛందోధికారము.

---

1 నామనునక. క. భజసనంబులు పెనంగు వసుసామయతి రెట్టి
దుదిక గాన్. 2 రతుణీయమైన రమణుఁడు.

కవిజనాశ్రయము

ఉద్ధరమాలావృత్తాధికారము

క. [1]పరఁగఁగ నిరువదియా
ఱుఁరముల కగ్గలము చెప్పఁగాఁ బొదము లు
ద్ధరమాలావృత్తము[2]లై
పరఁగు లయగ్రాహి లయవిభాతి యనంగన్.

లయగ్రాహివృత్తము.

ఇం ఒడరఁగా భజసగఁబలకడక భజస
నంబులు భకారము నొగడంబడి లయగ్రా
హిం బరఁగఁ జెప్పు కలశం బిడినయట్ల యఁగ
ణంబు కృతిమీఁద నమరుం బరహితార్థి!

లయవిభాతివృత్తము.

నసననసనంబులునగసననసగంబులును
నెసఁగఁ గృతిపాదములరసికతను జెప్పఁ
గుసుమశరవత్సుభగ! లయసదృశగుణా! వినుత
రస! లయవిభాతి యనిరసముకవీంద్రుల్.

---

* పరఁగిన. * లనఁబరఁగె.

* త్రిభఙ్గి.

ననలును ననలును ననలుమోససభములును
సగయుక్తములైనన్ మృదువైనన్ బ్రస్తుతమైనన్
వనరుహభవనిభులనఁదగుసుకవుల కొనరఁ
భఙ్గినిచెప్పున్ వడిదప్పున్ ప్రాసములొప్పున్.

లయహారివృత్తము.

పదునొకఁడు నగణములఁతుద సగణమును గురువుఁ గ
గదిసి మృదుపదరచనఁగొదవి క్రియఁ బ్రాసా[2]
స్పదవిరతి ననుపఁ దగుఁనది సుకవివరులు పొగడుదు
రసమబహుకృతుల విదిత లయహారిన్.

దండకలక్షణము.

అమరఁగ ననహంబులందాదిగా నొండె కాదేని నాదిన్
దకారంబు నొండె, లోనన్ దకారంబు లిమ్మై గకారావ

---

* నననలును ననలును సగయుక్తములైనన్
మృదువైనన్ బ్రస్తుతమైనన్
వనరుహభవనిభ! మనమలరఁ బ్రభంగినిఁ జెప్పున్
వడిదప్పున్ బ్రాసములొప్పున్.

అని సాహిత్యపరిషన్ముద్రణము. కాని ఈలక్షణము సంస్కృతాంధ్ర ఛందఃకారుల త్రిభఙ్గి లక్షణములతో సంవదింపకపోవుటను లక్ష్యమైనను ప్రాచీనగ్రంథముల లభించనందునను రెండు వ్రాతప్రతులలో పై మేము చూపిన లక్షణముకాననగుచుండుటను లక్ష్యము ప్రాచీనుఁడు ప్రామాణికుఁడును నగు పాల్కురికికి యనుభవసారముసఁ గానవచ్చుటచేతను నైదానినే పరిగ్రహింపనగు.

1 వాచా.

పానంబుగాఁ జెప్పినన్, దండకం బంద్రు దీనిం గవీంద్రుల్ జగ
ద్ధీతకీర్తి! పురారాతిమూర్తి! సముద్యద్గుణార్థి! సదాచారవర్తి!
వణిగ్వంశచూడామణీ! సాధుచింతామణీ! శిష్టరక్షామణీ!
సుందరీసత్కవిద్యామణీ! రేచనా! కావ్యసంసూచనా!
నిత్యవైరోచనా!

ఇది వాదీంద్రచూడామణి చరణసరసీరుహా మధుక
రాయమాణ శ్రీనకాభరణాంకవిరచితంబైన కవిజనాశ్రయ
మను ఛందంబునందు ఉద్ధరమాలావృత్తాధికారము.

కవిజనాశ్రయము

ఆర్ధసమవృత్తాధికారము

క. కమలాధీశుఁడు రేచన
కమలాసన కమలనాభకమలాప్రియవృ
త్తములమహత్త్వము తేజ
స్సమేతుఁ డొనరించు నర్ధసమవృత్తములన్.

క. ఆది ద్వితీయవిలస
త్పాదంబులు వేఱువేఱుభంగుల నిడ న
ప్పాదములఁబోలఁ దక్కిన
పాదము లర్ధసమవృత్తపద్ధతి నొప్పున్.

ఉ. అయ్యర్ధసమవృత్తంబు లన్నవి స్వస్థానార్ధసమవృత్తములు, పరస్థానార్ధసమవృత్తములు నా రెండు దెఱంగు లయ్యె. స్వస్థానార్ధసమవృత్తము లన్నవి యుక్తాదిషడ్వింశతిచ్ఛందం బులలో నొక్కఛందంబున మొదటిపాదంబును రెండవపాదంబును నొక్కవృత్తముగా వ్యత్యాసముచేసి చెప్పునవి. మఱి పరస్థానార్ధసమవృత్తము లన్నవి మొదలిపాదంబును మూఁడవపాదంబును నొక్కఛందంబున రెండవపాదంబును నాల్గవపాదంబును నొక్కఛందంబునఁ జెప్పునవి. స్వస్థానార్ధసమవృత్తములలో—

నారీష్లుతవృత్తము.

వార స్త్రీసంసేవ్యశవత్తా! మతాగా
కారంబు నిత్తాజగణగస్వరూపం
బారంగం బూర్వాపరార్ధంబు లైనన్
నారీష్లుతం బన్నదినామ మయ్యెన్.

రతిప్రియవృత్తము.

ఖ్యాతంబై మనజరగ ప్రజంబుతో సం
గతంబుగా జభసజగంబు లూర్జిత
శ్రీతన్వీప్రముదితాచిత్త! చిత్తజాతా!
రతిప్రియం బనిరి తోకంబుగాఁ గవుల్.

అజితప్రతాపవృత్తము.

సజసాగణాళివికాసన్నపనీ
రజముఖా! నభజార ప్రజంబుతో
నజితప్రతాపకుభయార్థములై
నిజముగాఁ దగు నానిం దిరంబుగాన్.

కోమలీవృత్తము.

జననుతకీర్తి! నాజాయగణంబుల్
ఘనంబుగా జభసరకారంబుతో
ననుపములై యుభయార్థములందున్
బెనంగఁ గోమలి యనుపే రొప్పగున్.

వ. మఱియును బరస్థానార్థసమవ్యత్తంబులలో—

మనోహారవృత్తము.

చారిత్రనిదాన! తోజావములు
ద్ధురమయ్యె సకారచతుష్కముతో
నారంగఁబడ న్నుభయార్ధములఁ
విరచింప మనోహారవృత్తమగున్.

మణివితానకాంతివృత్తము.

సంబుద్ధీ! మసాజంబుతో గకా
[1]రంబుతో రనమురంబునుఁ వకా
రం బొందఁ గవిరాజతోభతా
ర్థం బగుఁ మణివితానకాంతికిన్.

క. ఇప్పాటఁ దొల్లి పింగళు
చెప్పినక్రియఁ దప్పకుండఁ జెలువలరంగాఁ
జెప్పఁబడె వల్లి ప్రాసలు
తప్పక యర్ధసమవృత్తతతి విచిత్రముగాన్.

ఇది శ్రీవాణీంద్రచూడామణిచరణసరసీరుహా మధు
కరాయమాన శ్రీవకాభరణాంకవిరచితం బైన కవిజనా
శ్రయం బనుచందంబునందు అర్ధసమవృత్తాధికారము.

---

1 రంబుగూడిరనరంబులతో వకా.

కవిజనాశ్రయము

విషమవృత్తాధికారము

క. విలసదురుకావ్యరచనా
విలసన్మతి రేచఁ డఖిలగవిద్యావిదుఁ డి
మ్ముల నాదివిషమవృత్తం
బులు సెప్పు రసోత్కటముగఁబూర్వోక్తవిధిన్.

వ. విషమవృత్తంబులలోపల స్వస్థానవిషమవృత్తంబులు, పర
స్థానవిషమవృత్తంబులు, సర్వపరస్థానవిషమవృత్తంబులు
నామూఁడుదెఱంగు లయ్యె నందు.

క. వెలయంగఁ గొన్నిపాదం
బులు వేఱుగ నొక్కఛందములనఁ జెప్పిన జా
తులఁ దగఁ గబ్బంబులను
న్వోలసిన స్వస్థానవిషమవృత్తము లయ్యెన్.

క. తనయొత్తికొన్నఛందం
బున నందము నంద మీఁదఁ మొనసినఛందం
బును గలయఁజెప్పిన న్మతి
వినుతపరస్థాన విషమవృత్తము లయ్యెన్.

క. వివిధవిధుల ఛందఁబులఁ
జెవులకు సొగియించియుండఁ జెప్పినఁ దద్ వృ

త్తవిధిని సర్వాపరస్థా
నవిషమవృత్తంబు లయ్యెఁ నానావిధులన్.
అందు అంగజాస్త్ర యనుస్వస్థానవిషమవృత్తము
శ్రీరమణసంసేవ్య! భమంబుల్
సేరి సగంబుల్ చెల్వుగ రెంట్ట
సారంబై మసజంబు గస్థితం
బారెంట్ట జను నంగజాస్త్రకున్.

భ	U	I	I	మ	U	U	U	స	I	I	U	గ	U	} ద్రుగ్ధవతి
	U	I	I		U	U	U		I	I	U		U	
మ	U	U	U	స	I	I	U	జ	I	U	I	గ	U	} శుద్ధవరాటి
	U	U	U		I	I	U		I	U	I		U	

అందు వారాంగి యనుస్వస్థానవిషమవృత్తము.
సరోజనేత్రా! జతజల్ గగంబుల్
వారాంగికాఖ్యన్ వలనొప్పి యుండున్
సారంబు గాఁగా తతజల్గగంబుల్
వారాంగి కంత్యంబున వచ్చు రేచా!

జ	I	U	I	త	U	U	I	జ	I	U	I	గ	గ	U	U	} ఉపేంద్రవజ్ర
	I	U	I		U	U	I		I	U	I			U	U	
త	U	U	I	త	U	U	I	జ	I	U	I	గ	గ	U	U	} ఇంద్రవజ్ర
	U	U	I		U	U	I		I	U	I			U	U	

అందు నదీప్రఘోష యను స్వస్థానవిషమవృత్తము.
ఆదిని బాదము భాద్వి రేఫావళిన్
సదుజ్జ్వలాంగా! జతజస్థ రేఫలన్

ముదంబుతోఁ దక్కినమూఁడుఁ జెప్పినఁ
నదీప్రఘోషం బనునామమై చనున్.

భ ల ।। భ ల ।। ర ల । ల ర ల । ల
జ । ల । త ల ల । జ । ల । ర ల । ల
। ల । ల ల । । ల । ల ।
। ల । ల ల । । ల । ల ।

} వంశస్థవృత్తము

అందు శ్రీరమణ మనువృత్తము.

భూరిభమప్రోద్భూతసగంబుల్
సేరఁగ భాభలఁ జెందిన గా నా
థారముగాఁ జనఁ దక్కినమూఁటన్
శ్రీరమణం బని చెప్పిరి సూరుల్.

భ ల ।। మ ల ల ల స ।। ల గ ల
భ ల ।। భ ల ।। భ ల ।। గగ ల ల
ల ।। ల ।। ల ।। ల ల
ల ।। ల ।। ల ।। ల ల

అందు శరభక్రీడ యనుపరస్థానవిషమవృత్తము.

ఋతద్విడ్వ్యంశాలీ! యమనసరగశ్రీల నాద్య
ద్వితీయాంత్యస్థానప్రకరము లతిశ్రావ్యముంగా
స్థితం బైన మభనయయములఁ శేషపాద
ప్రతానం బందంగా ధరణి శరభక్రీడ యయ్యెన్.

య । ల ల మ ల ల ల న ।। । స ।। ల ర ల । ల గ ల
। ల ల ల ల ల ।।। ।। ల ల । ల ల

మ ।ు ।ు ।ు భ ।ు ।ు ।ు న ।। ।య ।ు।ు య ।ు ।ు

య ।ు ।ు మ ।ు ।ు ।ు న ।। ।స ।। ।ు ర ।ు।ు గ ।ు

అందు వీణారచన యనుసర్వాపరస్థాననిషధువృత్తము.

సారాగ్ధవిచారా ! తయసాగగణోక్తా
కారంబును నత్తజన భగాసమయమ్ుక్ స
చ్చారిత్రనిధీ ! తజనభసత్ప్రీకరము వీ
ణారచన కగ్ుక్ భసనజరంబులందొగిన్.

త ।ు ।ు । య ।ు ।ు స ।। ।ు స ।। ।ుగ ।ు

త ।ు ।ు । జ ।ు । న ।।। భ ।ు ।।గగ ।ు ।ు

।ు ।ు । ।ు । ।।। ।ు ।। ।ు ।ు

భ ।ు ।। స ।।ు న ।।। జ ।ు । ర ।ు ।ు

విషమవృత్తంబులలో రథగమన(మనోహర) వృత్తము.

పృథుననరజగా విపృత్తసుందరోద్యత్
ప్రథము తృతీయచతుర్థపాదముల్ సత్పృష్టా
తిథి ! నజజరయ ద్వితీయపాదయుక్తిక్
రథగమనమనోహర మ్మగుక్ ధరిత్రిన్.

న ।।। న ।।। ర ।ు ।ు జ ।ు । గగ ।ు ।ు

న ।।। జ ।ు । జ ।ు । ర ।ు ।ు య ।ు ।ు

న ।।। న ।।। ర ।ు ।ు జ ।ు । గగ ।ు ।ు

।।। ।।। ।ు ।ు ।ు । ।ు ।ు

అందు మణిదీపిక యనుపరస్థానవిషమవృత్తము.—

పరమచారిత్ర! భాసురయశ! నభానభసగణో
త్కరమునను ననల సజలత భకారముత సయుతినిసుం
దరనగారభరల్సనద్వ్యయత సయుతి నభరల్ సజమును జగల్
తిరముగా నొనగూడినత మణిదీపికాహ్వయమై చనున్.

న।।। భ ుల।। భ ుల।। న।।। భ ుల।। స।। ుల
న।।। న।।। న।।। స।। ుల జ।ుల। భ ుల।। స।। ుల
న।।। భ ుల।। ర ుల।ుల స।। ుల న।।। స।। ుల న!।। స।। ుల
న।।। భ ుల।। ర ుల।ుల స।। ుల జ।ుల। జ।ుల। గ ుల

మఱి యుద్ధతసౌరభక మనువృత్తము.

క. ఖంబుల నుద్ధతసౌరభ
కంబగు రనభ గురుగణము గలమూఁడగు పా
దంబున నయ్యుద్ధతనిల
యం బగు ననసాల నొనరఁ దత్పాదంబుల్.

మనమునఁ దలఁచిన మార్గమునే
యనుచరు ననయము నల్గకుమో
దానితల్లి వనితా యనుచో
ననె మును సకలజనాశ్రయుఁడున్.

న।।। న।।। స।।ు స।।ు
।।। ।।। ।।ు ।।ు
ర ుల। న।।। భ ుల।। గ ుల
స।।। స।।। స।।ు స।।ు

క. సమవృత్తముల చతుష్పా
దములందుల వళ్గు వ్రాలు తప్పక యామా
ర్గమునఁ బ్రవర్తింపనిచో
విమలయశోనిలయ! విషమవృత్తము లయ్యెన్.

ఇది శ్రీవాదీంద్రచూడామణి చరణ సరసీరుహామధు
కరాయమాన కవిజనాశ్రయ శ్రావకాభరణవిరచితంబైన కవిజ
నాశ్రయం బనుఛందంబునందు విషమవృత్తాధికారము.

కవిజనాశ్రయము

జాత్యధికారము

క. శ్రీకాంతాసఖుఁ డాళిం
తాకాంతనితాంతకాంతుఁడగు రేచనవాక్
శ్రీకమనీయుఁడు సకలక
లాకుశలుఁడు చెప్పు జాతిలక్షణ మొనరన్.

క. జాతులు మాత్రాసమక
ఖ్యాతగణప్రతతిఁ జెప్పుఁగగంధము లార్యల్
గీతులు మొదలగు నవి యుప
జాతులు భూతలవినూత్నఁజాతయళస్కా.

కందము.

క. ఆది గురు విడిన గురులే
పాదాదుల నెల్ల నిలుపఁగబడుఁ గందములం
దాదిలఘు విడిన లఘువే
పాదాదుల నిలుపవలయుఁగబరహితచరితా.

క. వెలయఁగ గా భజసనలం
బులు నేనుగాని కందమున కొండుగణం
బులు చొరవు వాని పాదం
బులనిడునవి మూఁడు నేనుఁమూఁడున్నేనున్.

క. హిమకరపుర శరనగముల
నమరుపఁగాఁ జవదు జగణ మమందలి రెండ
ర్థములఁ నల మొండె జగా
ర మొండె నాఱవయొడం దిగరము గావలయున్.

క. కందము త్రిశరగణంబుల
నందును గాభజసనలమ్మో లైదునె గణముల్
పొందును నాఱిట నలజము
లొందుం దుది గురువు జగణ మొప్పదు బేసిన్.

క. నెల వెఱిఁగి నిడుదపాదం
బుల నాలవగణము మొదలఁగబొదలఁగ నిడఁగా
వలయును వ ల్లో పాధం
బుల తుద గురు వమరఁ గందమున కిడవలయున్.

ఆర్య.

క. క్రమమునఁ గందము రెండ
ర్థముల తుదఁ గురువు లుంచి తప్పక కడయ
ర్థము నాఱవయొడ లఘు విడ
నమితగుణైశ్వర్యధుర్య యదిమాయార్య యగున్.

గీతి, ఉపగీతి, ఉద్గీతి.

క. అమరఁగ నార్యాపూర్వా
ర్థము నన చెప్పనది గీతి తత్ క్రియ నపరా
ర్థమున నుపగీతి తద్వ్యత్
క్రమమున నుద్గీతి యగు జగద్గీతయశా. *

---

*ఇది కందవాత్యధికారము. అని ఈ పద్యమునకుఁ దరువాత నొక ప్రాఁక ప్రతిలో నున్నది.

తెనుఁగు జాతులు.

క. వెలయంగఁ దెనుఁగుబాసకుఁ
దలమయ్యెడు సీసములు మొదలుగా దరువో
జలు గీదియలును నక్కర
ములు ద్విపదలు రేచఁ డిష్టమున నొనరించున్.

సీ స ము లు.

క. ధాత్రిం గవిత్వాతత్త్వము
పాత్రతఁ గడునొప్ప వెలయు ప్రాజ్ఞులచేతన్
మాత్రోక్తి నష్టగణముల
మాత్రము సీసముల కెల్లి గమల్లియ రేచా.

క. నల నగ సల భరతలలో
పలనాఱును మీఁద రెండుపద్మాప్తగణం
బులుగా నాలుగుపదములఁ
జెలువగు నొకగాలితోడఁ సీసంబమరున్.

సీసంబులన్నవి విషమసీసంబులు, సమసీసంబులును నన రెండు తెఱఁగు లయ్యె నందు. విషమసీసం బెట్టిదనిన.

*ఉ త్సా హ.

ఊహా నేడ కాగహగణ మొండెనగణ మొండెద
త్సాహచర్య మొండె గురుకసహితముగ నొనర్పను

---

*ఊహా నేఁడగణమాలుగను నొనర నగణ మొండెఁద



త్సాహచర్య మొండె గురుకసహితముగ నొనర్పను
త్సాహమయ్యె నిదియంనుం బ్రశస్తముగ నొనర్ప ను
ర్వీహితోర్వరచిత! యనియ విషమసీసమై చనున్.

తానహామయ్యె గతియునది బ్రథస్తముగ నొనర్పను
ర్వీహాతోడుచరితయిదియఖిషమసిసమైచనున్.

గీ. ప్రాలు వల్లి లీలనోలినఖనిలిపి యూం
గణమెకాని యొందుఖగణము లిడక
నభినుతార్థరచనాయభినుతమైయుండఁ
జెప్ప విషమసీసఖమొప్పుఁ గృతుల.

ఋతీసమసీసంబు లన్నవి అవకలిసీసము ప్రాససీసము అక్కిలి ప్రాససీసంబు, వడిసీసంబు, అక్కిలివడిసిసంబునా నేను లెఱింగు లయ్యె.

అవకలిసీసము.

పాదంబు నాలుగుఖపాదంబులుగఁజేసి
మొగలి మూఁడిటికిలోకఖవిదితమైన
నలనామ గణములుఖవెలయ నిర్మూఁ డిడి
మానుగాఁ దక్కిఖనవానియందు
నగణముల్ రెం డిడిఖితగఁ గూడఁ బాదముల్
నాలుగు నిప్పాటఖనోలి నిలిపి
సమసీసములుఁ జెప్పుఖడమరంగ రెంటికిఁ
బ్రాసముల్ వేఱుఖాఖజేసి యొనర

ఆ. సలలితముగ నిట్లుఖవిలసత్పదంబుల
రసికమైనరచనఖలెసగియుండఁ
కవిజనాశ్రయాంకుఖడవకలిసీస మి
ప్పాటఁ జెప్పఁ బనిచెఖతేటపడగ.

ప్రాసనీసము.

ప్రాసంబు నాలుగుపాదంబులందును
పన్నుగా నిడి పెఱపాదములను
ప్రాసంబు లిడక తత్పాదంబులం దెల్ల
పన్నుగ వఱ్ఱిట్లుపరగ నిలిపి
దేసితెనుంగులోతియ్యనినొడువుల
శ్లేష్మంబుగా నగ్గదృష్టిఁ దెలుపు
ప్రాసనీసము; దీనిపశ్చిమార్ధంబున
ప్రాసంబు వేఱొకప్రాసమైన
ఆ. శ్రీసమేతుఁడైన శ్రీపాదపంకజా
వాసమధుకరుండువాసవప్ర
హాసభాసిరేచఁగడనుపండితుం డిట్లు
ప్రాసనీస మరసిపరఁగఁ జెప్పె.

అవకలి వడిసీసము.

వివిధచతుఃషష్టివిద్యల నజుఁ డని
వినతనయోపాయవిమలబుద్ధి
నమరేంద్రసుతుఁ డనియధికతేజంబున
నాదిత్యుఁడని సుందరాంగయు క్తి
నంగజుఁ డని నీతినంగాధిరాజని
యలవున నభిమన్యుఁ డనిసమ స్త
జనులు ముదంబునశ్రావకాభరణాంక
సత్కవి కవిజనాశ్రయగుణాంకుఁ

గీ. బొగడుచుండుదు రని యిట్లుపూర్వరచన
నలరఁ జెప్పిన నది సీసమయ్యె దీని
పశ్చిమార్ధంబు వడి యొకపాట నిలుప
నదియె నవకలివడి సీసమయ్యె గృతుల.

సీ. వృత్తంబునకు బలెవెలయ నార్గడుగుల
వెస ప్రాసముల నిల్పినిరతు లునుప
ప్రాససీసంబగు;పశ్చిమార్ధము నిట్లు
భాసిల్ల నవకలిప్రాససీస
మమరు; ముక్తైకొన్నయతిపాదములనెల్ల
నడరిన వడిసీసమనఁగఁ బరగు
నర్ధ మర్ధమునకుయతులు వేఱై చన
చెప్ప నక్కలివడిసీసమయ్యె

గీ. నవకలికి నిట్లు ప్రాసంబుఁ బ్రతిశయిల్లు
యతులు ప్రాసంబు లిష్టసంగతుల నడవ
నదియె సమసీస ముత్సాహగతుదనుగీతి
పరగ విషమసీసంబగుభానుతేజ!

తరువోజ.

నలనామగణము లీనగణంబుతోడ
నాలుగుగాఁజేసినాటించి యిట్లు
కలయంగ నెనిమిదిగణములై రెండు
గణములతుది యతిగానిల్పి తుదల
వెలయంగఁ బాదముల్ విరచింపవల్లు
వేఱ్వేర నిప్పాటనిదితమైయుండ

సలలితగతిఁ గృతిఁచనఁ జెప్పుఁ డనియె
జానుగాఁ గవిజనాశ్రయుఁడు దరోజ.

మఱిగీదియలన్నవి విషమగీదియలు సమగీదియలు నని రెండు తెఱంగు లయ్యె నందు విషమగీదియలు ఎత్తుగీదియ, ప్రగీదియ, మేలనగీదియ యనఁబరఁగె నందు—

ఎత్తుగీదియ.

శ్రీదయితాధిపా న
యోదయనలినన్ర
యోదితమైన నెత్తు
గీదియ యొప్పుఁ గృతుల

అందుప్రగీదియ.

మూండుసేసినగణములు రెండునలములు
మూండినగణములును మొగినహాంబు
పోండిగాఁగ నర్థమున కగు మీఁద ని
ట్లుండఁ జెప్పవలయుఁనొగిఁ బ్రగీతి

అందే మేలనగీదియ.

ఒనర నేడయైన గణములొప్ప బెరసి యుండ
ఘనతరముగ వల్లు నిట్లు గలిసియుండ నిలిపి
వినుత మేలన మను గీతి విస్తరంబుగాఁగ
జనుతుండు సెప్పె వరవిశాలకీర్తియుతుఁడు

సమగీదియలలోఁ దేటగీదియ—

* తే. నాలుగడుగులను నలగ నలన నంబు
లోలినిలిపి మూఁడగుకడగానొండెవళ్లు
వ్రాలునిడియొండె జెప్పిన గవస్తుకవిజ
నాశ్రయా! తేటగీదియ గయగు ధరిత్రి.

ఆటవెలది. న న న నల నగమ్ములొనర గొక్కపా
దంబు నగణపంచగకంబుగూడ
నవులదానియవల గ నదియును నట్లుకాఁ
జెప్పనాటవెలఁదియొప్పుఁగృతుల.

అక్కరలు—

క. వినుత ద్వ్యత్రిచతుర్గురు
జనితగణంబులు రవీంద్రగచంద్రాఖ్యములై
చను నక్కరజాతుల కె
ల్లను నాదివగణము మొదలగలసు విడవలయున్.

---

*ఖనగణత్రయంబు నింద్రద్వయంబును
హంసపంచకంబు నాటవెలఁది
సూర్యుఁ డొకనిమోఁద సురరాజు లిద్దఱు
దినకరద్వయంబు తేటగీది.

అని యీ పద్యము తేటగీదియ యాటవెలఁదులకు లక్షణముగావ్య వహృత మగుచున్నది. కాని ప్రాచీనలాక్షణికరీతిని లక్షణపుఁబోపోకడ లుండుటను, యతిస్థానకథనమునను వ్రాతప్రతిలో లభ్యమైనందునను పై లక్షణములు గ్రహింపబడినవి. ఖట నగణమన సూర్యగణము. నలమన ఇంద్ర గణము అని తెలియవలెను.

అవి మహాక్కర, మధ్యాక్కర, మధురాక్కర, అంత రాక్కర అల్పాక్కర, అను నేను తెఱంగు లయ్యె అందు.—

మహాక్కర

అమరఁ బ్రావళ్లు రెండునాఁ జెలఁగి నా ।
లగుచోట విరతి యాదిత్యమీఁద
నమరపతి రెండు మూఁడునా లైదునా ।
అగుతావులను నిల్పి సొబగుమీఱి
నమరఁ జేయుచుఁ బ్రాస నేడగుచోట ।
నదికిన యేడుగణములలోనఁ
ద్రమముతప్పక యప్పాట బెద్దయ ।
క్కర మెప్పఁ గవిజనాశ్రయుఁడు సెప్పె.

మధ్యాక్కర.

సురరాజు సురరాజు గూడి సూర్యతో ।నొడఁబడి మతీయుఁ
గర మెప్ప నిప్పాట నాఱు । గణముల మధ్యాక్కరంబు
విరచింపఁ బంపెఁ బ్రావళ్లు । వెలయఁ గవిజనాశ్రయుండు
సురుచిరంబుగను సుశబ్ద । శోభితం బగునట్లుగాఁగ.

మధురాక్కర.

రవిదివిజరాజగీర్వాణ । రాజదేవాధిదేవ
కువలయప్రియులిప్పాట । గూడ నేను గణములు
నవిరళముగఁ బ్రావడి మధు । రాక్కరంబు ధరలోనఁ
గవిజనాశ్రయుఁ డెఱిఁగించెఁ గవుల కింపు జనియింప.

అంతరాక్కర—

*ఇనుఁడొకఁడు సురేంద్రయుగ మిందుఁడొక్కఁడుం
బొనరియుండఁ బ్రావళ్లు పూర్వంబుగాదు.
ననఁగ నాల్గిటయతిత్రి కాంత్యంబువర్ణ
మనుపమానాంతరాక్క రాఖ్యంబు రేచ!

అల్పాక్కర.

ఇంద్రుండు యుజీయొక్క యింద్రుఁగూడి
చంద్రుతో నొడఁబడి చనినసత్క
వీంద్రు లల్పాక్కరం బిదియందురు
చంద్రాస్య కవిజనా శ్రయకవీంద్ర.

ద్విపద.

ఇంద్రగణములు మూఁడినగణం బొకటి
చంద్రాస్య ద్విపదకుఁ జనుఁ జెప్పరేచ.

త్రిపద.

త్రిదశేంద్రు లాఱగు పదియగు నెడనక్క
గదియ రెంటను మూఁటను
నదుకుడుఁ ద్రిపదకు నమరు.

---

* ఇనసురేంద్రచంద్రంబు లిప్పాటవచ్చి
బొనరి యుండంగఁ బ్రావళ్లు పూర్వభంగి
ననగణంబులు నాలుగిం టం బెనంగ
ననుపమానాంతరాక్కర మయ్యె రేచ.

చౌపద.

నలగా భసలను గ్నాల్గిటిలోనగ
వలసిన నాలుగు గ వడిగాఁ బూనగ
వెలయ గణద్వయవిశ్రమ మైనగ
అలవడుఁ జౌపద గ కన్వితమైనన్. 32

షట్పదము.

త్రిదశేంద్రగణములు వెలయ నిర్ మూఁడిడి
కదియ నంత్యంబునఁ జంద్రుఁ గూర్చి
తుది యిట్లుగా ముదిఁ జెప్పిననదియ ష
ట్పద మగు మల్లియ రేచ నాఖ్య. 33

గద్యము. ఇది వాదీంద్రచూడామణిచరణసరసీరుహాతధు
కరాయమాన శ్రావకాభరణాంకవిరచితం బైనకవి
జనాశ్రయ మనుఛందంబునందు జాత్యధికారము.

కవిజనాశ్రయము

షట్ప్రత్యయాధికారము

క. [1]శ్రీనారీప్రియుఁ డఖిలబు
ధానందకరుండు కవిజనాశ్రయుఁడు ధరి
త్రీనుతుఁడు సమస్తకళా
నూనుఁడు షట్ప్రత్య[2]యములఁ గొగి నెఱిఁగించున్. 1

క. క్రమమునఁ బ్రస్తారమున
ష్టమును నుద్దిష్టమును వృత్తసంఖ్య యనంగా
నమరు లగక్రియ యన న
ధ్వము నన షట్ప్రత్యయములు దనర్ గృతులన్. 2

క. ఇడి గురువుక్రింద లఘువ
క్కడ సవ్యశమును నేసి పిఱుఁదఁ గదియుఁగ గుసనం
దిడఁ బ్రస్తారము రెండిడి
మడుప నగును వృత్తసంఖ్య మల్లియ రేచా! 3

క. ధరవృత్తసంఖ్యలో సవ
మురువుఁజేసి సనగూడుఁ మొక్కడు లఘువుల్
గురువులు సమవిషమంబుల
విరచింపఁగఁ జెడిన యట్టి వృత్తముపచ్చున్. 4

---

1 శ్రీనారీప్రియకరుఁ డఖిలానందకరుండు.....2 యుఁబులొప్పుఁ గఁజెప్పున్.

క. ఒక్కటి మొదలిడి మడుపుచు
నక్కడ తుదదాఁక లఘువు లంచలి లెక్కల్
లెక్కించి కూడి పదపడి
యొక్కటి మఱియందుఁ గూడ నుద్దిష్టమగున్. 5

క. తరతరముదొంతి వృత్తా
క్షరములు లెక్కాదికంబుగా నిల్పి యధోఽ
క్షరము లుపర్యక్షరములు
పరువడి గూడుచు నుపాంతపర్యంతముగాన్. 5

క. కలయనుపాంతాధోక్షర
ము లుపాంతములందు నిల్పి మును కూడిననొ
క్కలగక్రియ తత్పిండిత
మలవడసద్వ్యత్తిసంఖ్య మల్లియ రేచా!

క. అగునధ్వ మేకరహిత
ద్విగుణితసంఖ్యాంగులీకృతి వ్యాపకమి
ద్ధగుణాఢ్య! కవిజనాశ్రయ!
జగజ్జనాథారధీర చారుచరిత్రా!

ఇది వాదీంద్రచూడామణిచరణసరసీరుహమధుకరాయమాన శ్రావకాభరణాంకవిరచితంబైన కవిజనాశ్రయమను ఛందంబునందు షట్పత్యయాధికారము.

కవిజనాశ్రయము

దోషాధికారము

క. శ్రీశితవక్షుఁడు విద్యా
శ్రీశితముఖుఁ డఖిలజనవినేషితకీర్తి
శ్రీశితభువనుఁడు సుకవిజ
నాశ్రయుఁ డెఱిఁగించుకృతుల నగుదోషంబుల్

క. రూపిత పునరుక్తివ్య
ర్థాపార్థవిసంధి సంశయచ్ఛందోభం
గాపక్రమ యతిభంగవి
రూపోక్త్యపశబ్దములు విరోధము కృతులన్.

క. అని యిట్లు దశవిధములగు
మునిమతమున కావ్యదోషములు వాని నెఱుం
గనివాఁ డెప్పాటి నెఱుం
గు నుదాత్తకృతిప్రసంగ గుణదోషములన్.

క. మునుసెప్పినశబ్దమె చె
ప్పునేని కొఱతేక శబ్దపునరుక్తి యగున్
మునుసెప్పిన యర్థమె చె
ప్పునేని కొఱలేక యర్థపునరుక్తి యగున్.

క. దినకరుఁడని మఱిదినకరుఁ
డనఁగా శబ్దపునరుక్తి యనఁ జనుఁ గృతులఁ
దినకరుఁడని యాదిత్యుం
డనఁగా నర్థపునరుక్తి యనిరి కవీంద్రుల్.

క. అయనయసమేత! కమనీ
యయశా! పునరుక్తియయ్యెనమరుఁ బదావృ
త్తియు మఱి వీప్సాభీక్ష్ణ్యక్రి
యాసమభిహారమైన క్రియలఁ గృతులన్.

క. తనసత్యము తనశౌచము
తనశౌర్యము తనవిశేషదానము చతురా
ననునకుఁ బొగడఁగ మిక్కిలి
యని యాక్రియఁ జెప్పినది పదావృత్తి యగున్.

క. విను వసతి వసతి దప్పక
వన మనఁగా వీప్స వచ్చి వచ్చి చనుం దా
ననఁగను నభీక్ష్ణమిమ్మి
ట్లనఁగాఁ గృతులఁ క్రియాసమభిహారకమగున్.

క. మొదలి క్రియతో నమర్పక
విదిత విరుద్ధార్థయుక్తి విపరీతంబై
తుదఁ గ్రియరాఁ జెప్పిన వ్యా
ర్థదోష మని రఖిలకావ్య తత్త్వవిధిజ్ఞుల్.

క. పొడిచి యొడువంగ బగఱను
కడుకరుణాపరుఁడ వీవు గావున నీక

లైదువారు లేరు పగఱె
క్కడ నని యిప్పాటచెప్పఁగా వ్యర్థమగున్.

క. తనకడకు వలచి యేఁబో
యిన నొల్లం డొల్లఁ డింక నే నాతనిఁ గా
మిని గవయ నేమినోఁచితి
నన విరహిణి కమరు నీక్రియలు వ్యర్థములై.

క. వన మిదియ కంఱె తోడ్పడు
మన వన మనికొండు రెండు మడుఁగులుఁగాఁ జె
ప్ప నపార్థదోషమగునది
చను మత్తోన్మత్తబాలఁచరితములందున్.

క. తలరమి నీతో మేరువు
అలవి యగుంగాక యొరులు అలవియె వరఁడ
జ్వలతేజ యనఁగ సంధిం
గలయని నొడుపులు విసంధికము లనఁబరఁగున్.

క. ప్రియమున నే నిన్ను మనఃప్రియుపాలికిఁ బుచ్చఁబోయి బింబాధర! పా
డియె యిట్లు చేయనని సం
శయార్థముగఁ జెప్పఁ గృతులఁసంశయముయ్యెన్.

క. భూభాగనభోభాగది
శాభాగప్రవర్తికీర్తి సత్కృతికృతి చ్ఛం
దోభంగ మిట్లుగా ఛం
దోభంగం బను ప్రథానదోషం బయ్యెన్.

క. దినకరుఁడును హిమకరుఁడును
మనసిజుఁడును బోల్ప నీసమానులు సత్కాం
తి నుదాత్తతేజమున సొబ
గున ననిన నపక్రమం బగుఁ వ్యుత్క్రమమై.

క. వినుతచ్ఛందంబునఁ జె
ప్పినయెడ నిలుపక కడలను గదప్పి నిలుచుచో
ప్పునఁ జెప్పిన నది యతిభం
గనామదోషమగుఁ గృతి జగజ్జనవినుతా!

క. వెలయంగ లక్ష్యలక్షణ
ముల సిద్ధములైన శబ్దములుగాని కుసం
ధులు మొదలైనవిరూపో
క్తు లెల్ల నపశబ్దనామదోషము లయ్యెన్.

క. పరఁగ నికారోపరిత
స్వరమ యికారంబుతోడ సదృశముగా నె
వ్వారి యిల్లిది యిట్లన కె
వ్వారిల్లి దిట్లనఁ గుసంధిదోషం బయ్యెన్.

క. స్వరగణముకూడి కృతిఁ ద
త్స్వరమైన నకార మొంది గ్రాలె చనఁగా
దొరవీవు నజుఁడు ననకయ
దొరవీవు న్నజుఁడు ననినఁదుస్సంధి యగున్.

క. నుడువులకు సంధి నెగ్గులు
పొడమిన శ్రుతిదుష్టమయ్యె భూతలమున ని

చ్చెడునెడ నిను మడిసిరి యనఁ
బడు నీజోడనినఁ జుట్టుప్రావఁగుఁ గృతులన్.

క. తుద వేఱుసేసి మఱిచ
క్కదపుం దెనుఁగున నమర్చి కలవంబుజముల్
పదియు ననక కలవంబుజ
పదియని కృతిఁ జెప్ప వైరిపక్ష మనఁబరగున్.

క. వెలయఁగఁ జెఱాకు విలుగొని
యలరమ్ములఁ జేతఁ బట్టి యంగజుఁడు విరా
హులనేయు నేర్పుకడిమిఁ
దొల మెలయఁగ ననినఁ గాకుదోషం బయ్యెన్.

క. ఈతఁడు "నృపస్యనగరం
యాతి"యనం జనిన సుప్తిజంతంబులు కృ
త్యాతీర్త్వాజిత్వా యన
బ్రాతిగ నిక్రియలు సొరవు భాషాకృతులన్.

క. విత్తసుకవివాక్యం బవ
గతమై కవయోవదంతికావ్యం బని స
త్కృతినీక్రియఁ బెట్టించిన
నతిశయమైయుండు సుప్తిజంతంబయ్యెన్.

క. ఇవిమొదలగు నొడువు లనే
కవిధగ్రామ్యోక్తు లెన్ని కలవన్నియు స
త్కవు లపశబ్దములని త
త్కవితల మెచ్చురు కవీంద్రకల్పమహీజా.

క. శ్రీదేవీపతిరేచఁడు
గాదిలిపై చనఁగ దేశకాలకళాలో
కాదివిరోధస్థితుల స
మాదరమునఁ దెలియఁ జెప్పునఖిలజనులకున్.

క. కలహంసలు క్రొవ్వూమిడి
తలికులలోఁ గోకిలాళితామరవిరిపు
ఱ్వులలో నాడెడు ననును
క్తులు దేశవిరోధనామదోషము లయ్యెన్.

క. చినికెడుఁ బురినెమిళులు ముద
మునఁనాడెడు నింద్రగోపములు పాఱెడు నా
మనికాల మయ్యె నిలలో
ననఁ గాలవిరోధదోషమనిరి కవీంద్రుల్.

క. అసమగజము లందలములు
కొసమాత్రకుఁ దెచ్చు నట్టిగుట్టింబుల నం
కుస మిడక యొక్కు ననఁగా
హాసనీయకళావిరోధమనిరి కవీంద్రుల్.

క. విను కరహీనుఁడు తగ వ్రా
సినపాత్తము తెచ్చి యొక్క చెవిటి వినఁగ బో
రనఁ జదివె మూఁగ సభలో
నన లోకవిరోధదోష మనిరి కవీంద్రుల్. 31

క. ఘనదండకాష్టకృష్ణా
జినములు సొగయింప నొక్కజినమునిఁ చనుదెం

చెనఁగ సమయవిరోధం
బని కవులకుఁ జెప్పుఁ గవిజనాశ్రయుఁ డొనరన్.

క. జిననుతధర్మమహింసయ
యనుమతమున వితతముగ గజాసురుఁ బాపం
బని చంపఁ డయ్యె నీశ్వరుఁ
డన నిది యాగమవిరోధమనిరి కవీంద్రుల్.

క. అని యిట్టివి దశ దోషము
లనఁ జనుఁ గృతి నివియ వెండియతిశయతరమై
చనుఁ గొన్ని యొడల ధీరుల
మన మలరంగఁ జెప్పి రేనియ మల్లియ రేచా!

క. జయదేవాదిచ్ఛందో
నయమున సంక్షేపరూపనం జెలువుగ మ
ల్లియ రేచన సుకవిజనా
శ్రయుఁ డీఛందంబుఁ జెప్పెఁ జనులకుఁ దెలియన్.

గద్యము. ఇది వాదీంద్రచూడామణిచరణసరసీరుహామధుకరా
యమాన కవిజనాశ్రయశ్రావకాభరణాంకవిరచితం బైన
కవిజనాశ్రయమను ఛందంబునందు దోషాధికారము.

ప్రకీర్ణకములు

సంజ్ఞాధికారము

గణాధిదేవతలు

క. మ భ జ స న య ర తగణముల
కభిమతముగ భువియు శశియు నర్యమపవనుల్
ఋభునిలయ సలిలపావక
నభములు దేవతలు బుధజనస్తుత రేచా!

గణఫలములు

క. సరసాన్న రుచిరభూషణ
పరితాప స్థానచలన బహుదుఃఖ రుజా
పరమాయు రచలలక్ష్మీ
కరములు మ య ర స త జ భ నగణములు వరుసన్.

గణవర్ణములు

క. గారుత్మత గోరోచన
సారంగ పిశంగ కుముద చందన రక్తాం
భోరుహ కనకప్రభలను
నారయ మగణాది యగుగణావలి వొల్చున్.

గణగ్రహములు

క. ధరణిజ శశి రవి బుధ గురు
సురరిపుగురు మంద ఫణులు సొరిదిగ్రహంబుల్
పొరి మభజసనయరతగణ
సరణికి ఛందోమతంబు చర్చింపంగన్.

గణకులములు

క. మగణంబు శూద్రకులజము,
భగణం బగు వైశ్యజాతి, బ్రాహ్మణజాతుల్
సగణయగణములు, రగణము
జగణము నృపజాతి, యంత్యజంబులు నతలున్.

గణగోత్రములు

ఆ. కాశ్య పాత్రికపిలకౌశికవాసిష్ఠ
గౌతమాంగిరోజకణ్వాముసుల
గోత్రముల్ ప్రసిద్ధపాత్రముల్ మగణాది
నెన్నఁబడిన గణము లెనిమిదికిని.

గణోత్పత్తి

ఆ. చంద్రవహ్నిసూర్యచక్షుఁ డౌరుద్రుని
మూఁడుకన్నులందు మూఁడుగురువు
లుదయ మయ్యె; దాన నొప్పారె మగణంబు,
నందు స్థగణము లమరఁ బుట్టె.

క. భగణము సగణము నగణము
తగణంబు మరుద్గణములు తనరంగ మను

షడ్గణంబులు జయగణములు
మగణంబును రగణ మయ మహి రాక్షసముల్.

గణనక్షత్రములు

తే. జ్యేష్ఠమృగశిరయుత్తర చెలఁగు స్వాతి
సరవి రేవతి పూర్వాషాఢ కృత్తి
కయును బుష్యమి యనెడునక్షత్రపంక్తి
కదియు మ భ జ స న య ర తగణములకును.

గణరాసులు

క. అలి వృషభ సింహ తుల యుగ
జలచర చాపాది కటక సంజ్ఞకరాసుల్
లలి మ భ జ స న య ర తగణ
ముల కయ్యెను జగతిలోను మోహనరూపా.

గణయోనులు

ఆ. హరిణ సర్ప వృషభ హయరిపు కుంజర
మర్క టాజ చారు మహిషములును
మలసి యోనులయ్యె మ భ జ్ఞ స న య ర త
గణసమూహమునకు గుణగణాఢ్య.

గణగుణదోషవిచారము

తే. మొదల సంయుక్తవర్ణంబు పొందెనేని
మఱియ కారెంటికిని గ్రహమైత్రి వలయు;
నిది విచారింపరేని కృతీశ్వరుండు
పిడుగు మొత్తినగతిఁ గూలు బిట్టబిట్టు.

క. మగణం బెప్పుడు శుభగణ
మగు, నెన్నం గ్రూరగణము మతి డాసినచో
దెగఁజంపు, బుధుఁడు క్రూరం
బగుగ్రహముం గదిసి క్రూరుఁడై చనుమాడ్కిన్.

క. మగణంబు పద్యముఖమున
సగణముతోఁ గూర్చి చెప్పఁ జనుఁ గృతి యొండెం
దగుపద్య మొండెఁ గర్తకు
యఁగణాంతము చెప్పు శుభము లయ్యెడుగొఱకున్.

క. మభనయలు పద్యముఖమున
శుభ సుఖ ధన జయము లొసఁగి సొం పొనరించుం
బ్రభునాశము జతరస లని
సభలం బద్యాది నిడఁగఁ జన దెయ్యెడలన్.

క. నయలం జెప్పిన శుభ మగు,
జయలం జెప్పినను బతికి జయకీర్తు లగున్,
మయలం జెప్పిన సౌఖ్యము
రయలం జెప్పినను జెట్టి రయమున వచ్చున్.

క. పొగడొందఁ బద్యముఖమున
రగణము యగణమును గూడి రాగిల్లిన నీ
జగమంతయు నేలెడువాఁ
డగుఁ గృతిపతి విభయుక్తుఁ డగుఁ గవివరుఁడున్.

క. రసలం జెప్పినఁ జిచ్చగు
జసలం జెప్పినను దెగ్గలు చయ్యన వచ్చున్
తసలం జెప్పిన మే లగు
మసలం జెప్పినను గర్త మండల మేలున్.

క. మునుకొని పద్మ్యముఖంబున
ననిలగణం బిడిన నాయురారోగ్యంబుల్
కొనసాగు, దానిముందట
ననలగణం బిడినఁ బతికి నలజడి సేయుఁ.

క. తగణంబు తొలుతఁ బిమ్మట
భగణంబును గదిసి యుండఁ బద్మ్యము హృద్యం
బుగ రచియించినఁ గర్తకు
నగణితముగ నొసఁగు నాయుశ్శ్రైశ్వర్యంబుల్.

క. నగణంబు గదిసి శుభకర
మగు యగణము గూడి యొసఁగు నర్థము సిరులుఁ
నగణయుత మైన భగణము
జగణంబును గూడి భాగ్యచయముల నిచ్చుఁ.

క. రజతలఁగూడిన నూరక
గజబిజి గావించుఁ, గావ్యకర్తకు సంప
ద్విజయములఁ జేయు భగణము,
నిజముగ నయరసల డాసి నిలిచినచోటఁ.

క. సభలం జెప్పిన విభవము
రభలం జెప్పినను జెట్ట రయమున వచ్చుఁ
శుభ మగు రయలం జెప్పిన,
నుభయము వర్ధిల్లునందు రుత్తమచరితా !

క. రాజున కాదిఁ మగణము
నోజం గదియించి సుకవు లొసఁగెడి పద్యం

భాజులజయ మీఁ జాలదె
తేజులు నేనుఁగులు భటులుఁ దేరులు సేనల్.

క. అనిలానలసంయోగం
బనుపమకీలాక రాళ మగువహ్నిభయం
బొనరించుఁ గర్తృ గృహామున
కనుమానము లేదు దీనిఁ గవీంద్రుల్.

క. తగణంబు గదిసి చంపును,
రగణము దా భీకరంపు రణ మొనరించున్,
సగణం బీఁకనొకచిత్రము
మగణముతోఁ గూడఁ గాలమానము పతికిన్.

క. అగిని గణంబున కిరుదెస
సగణముతోఁ గూర్చి చెప్ప సత్కవి మదిలో
నగి యైనఁ దిట్టి యైనను
బగనము గాకుండఁ గమలభవుఁడో శివుఁడో ?

క. ఏగణముఁ గదిసె వగణం
బాగణము సమస్తవఁగళావాప్తం బై
రాగిల్లు నినుము పరుసపు
మొగాగంబునఁ బసిఁడివన్నె నూనినకరణిన్.

అక్షరగుణదోషవిచారము

క. శ్రీకారము గలపద్యము
ప్రాకటముగ లచ్చియొసఁగి పతి కనవరతా
స్తోకజయము లొనగూర్చును
మూకరుణారక్షితాంగ మల్లియరేచా!

క. పాపాబాభామాలను
పాపాటరసంజ్ఞ లేనుఁ బద్యము మొదలఁ
రూపించి నిలిపి చెప్పిన
నాపద్దశలమను మూల మంద్రు కవీంద్రుల్.

క. ఖలఁ దగణ రగణ జగణం
బులు పురుషగణములు, భగణమును యగణంబు
లలనాగణములు, నగణము
పొలుప మగణ సగణములు నపుంసకగణముల్.

అక్షరనిర్ణయము

క. ఆదులు పదియే ననఁగాఁ
గాదులు దా నిరువదేను గణుతింపంగా
యాదులు పది యనిచనఁగా
నీదెస నక్షరము లమరు నేఁబది యనఁగఁ.

బీజాక్షరములు

సీ. అ ఇ ఉ ఋ ఌ ను నైదు నాదీర్ఘవర్ణంబు
లైదు నేకారాదు లైదు నిలిపి
వరుసగ వర్గాదివర్గపంచకమును
యాదు లైదుమ షాదు లైదుఁ గూడఁ
బదివర్గముల వర్ణపఞ్చకాల నొండొంటి
క్రిందఁ బొందుగ నిల్వ నందులోనఁ
బ్రథమాక్షరంబులు పవనబీజంబులు
నవలివి దహనబీజాక్షరములు

గీ. అవనిబీజంబు లగుఁ దృతీయాక్షరములు
వరుణబీజంబు లగుఁ దరువాతిపదియు
గగనబీజంబు లై దవకడల వెల్ల
వాని మేలును గీడును వలయుఁ దెలియ.

మ. క్షితిబీజంబులసంపదల్ పొవలుఁబోషించుంబ యోబీజము
ల్సతతంబుం బ్రమదంబొనర్చుశిఖిబీజంబుల్మృతుంజేయుమా
రుతబీజంబులు. శోకవారిధిఁ బడంద్రోచు న్నభోబీజముల్
పతినత్యంతదరిద్రుఁజేయు మొదలంబడ్యాలి నొందించినన్.

అఖండయతి

ఉ. మానుగ విశ్రమాక్షరసమన్విత మై స్వరమూఁదినన్ దదీ
యానుగుణాక్షరంబె కొనియైనను జెప్పఁగనొప్పు నీక్రియన్
భానుసవాస్రభాసి వృషభాధిపుఁ డన్నటు లర్థయుక్తమై
పూనినచో నఖండయతి పొ ల్పగు నాదికవి ప్రసిద్ధమై.

ప్రాదియతుబు

క. ప్రపరాపసమనుసుప్ర
త్యపినిద్దరధిన్యపాభ్యదాజ్ఞత్యవప
ర్యపసర్గ వింశతికి వ
ళ్లుపరిస్వారయుక్త మైన నుభయము చెల్లున్.

బిందుయతి

క. కచటతప లనఁగఁ బరఁగిన
ప్రచురం బగునేనువర్గపంక్తుల పిఱుఁదన్

రుచిరముగ బిందు ప్లూఁదిన
నచలం బైవళ్లు చెల్లు నంత్యాక్షరముల్.

గీ. జాకు వడి చెల్లు రత్నకంకణ మనంగ
ఝాకు వడి చెల్లు బర్హ్మాపించం బనంగ
ణాకు వడి చెల్లుఁ గనకమండప మనంగ
నాకు వడి చెల్లు దివ్యగంధం బనంగ
మాకు వడి చెల్లు విజితశంబరుఁ డనంగ.

ప్లుతయతి

క. దూరాహ్వానమునందు మ
హారోదనగానసంశయార్థములతుదన్
జేరువఁ దగ నాద్యచ్చుల
నారూఢిగఁ బ్లుతము వడి మహాత్త్వము మీఱున్.

సంయుక్తాక్షరయతి

క. వరకృతులకు సంయుక్తా
క్షరములలో నెద్ది ప్లైనఁ జను వడి యిడఁగా
గురుబుధజనవరదాయక
స్మరసన్నిభసుభగమూర్తి యల్లియరేచా !

పోలికవడి

క. పోలఁగ, పుప్పుబుభులకు మూ
పోలికవడి శీల ముల్లమున కెన యనఁగా
శీలం బుల్లం బనఁ గా
భూలోకం బమరలోకమున కెన యనఁగన్.

వృత్తాధికారము

యథాన్యచ్ఛందంబునందు—

మృగీవృత్తము.

విస్మరే
ఘన్మృగీ
మున్మగాఁ
జిన్మయా.

నారీవృత్తము.

నారీవృ
త్తారంభం
బారున్నా
కారంబై.

ప్రతిష్ఠాచ్ఛందంబునందు—

కన్యావృత్తము.

పొత్తొగాగా
పత్తిం గన్యా
వృత్తం బయ్యెన్
జిత్తం హారన్.

గాయత్రీచ్ఛందంబునందు—

వసుమతీవృత్తము.—

అందంబుగఁదసల్
పొందుఁ వసుమతిన్.

ఉష్ణిక్ఛందంబునందు—

మదరేఖావృత్తము.

కోపొందక మసగంబుల్
ప్రాపించుక మదరేఖన్.

పజ్ఝటిచ్ఛందంబునందుఁ—

మనోరమావృత్తము

నరజగంబులక మనోరమక
బరఁగు షడ్యతిం బఠింప నౌ.

మణిరంగవృత్తము

సప్రసాదరసాగము లొందుక
దీప్రభాణయతిక మణిరంగన్.

పంచకమలావృత్తము

పంచకమలాఖ్యక భయసల్గం
బంచితముగా షడ్యతిఁ జెందున్.

త్రిష్టుప్ఛందంబునందుఁ—

ఉపజాతివృత్తము

ఈరెండు వజ్రంబులు నిందుఁ గూడక
సరోజనేత్రా! యుపజాతి యయ్యెన్.

మందారదామవృత్తము

ఆఱేంట విశ్రాంతి యై తాతగా స్వా
ధారంబు మందారదామంబు రుద్రా!

సుముఖవృత్తము

నజజవము గ శరవిశ్రమము గ
సుజనసు తా! సుముఖం బెసఁగున్.

జగతీఛందంబునందు:—

పుటవృత్తము.

నగయుతయతితో నాతయుతం బై
యగణము తగ ఫాలాక్ష! పుటం బౌ.

చంద్రవర్త్మవృత్తము.

చంద్రవర్త్మ మగు సామజయతితోఁ
జంద్రజూట! రనభంబు సగణమున్.

కుసుమవిచిత్రవృత్తము.

కుసుమవిచిత్రం గొను నయయుగ్మం
బసదృశషడ్యత్యభిహిత మైనన్.

ఉజ్జ్వలవృత్తము.

స్మయరుచి తలషడ్యతి నుజ్జ్వలా
హ్వాయము ననభరావళిఁ జెందినన్.

అతిజగతీఛందమునందు:—

ప్రీతివృత్తము

సగణత్రయము గ జగసంయుతంబుగా
నెగడు న్నిధివిశ్రమనీతిఁ బ్రీతికిన్.

సుమంగలీవృత్తము

సజసంబుతో సగము సంగతితో సా
మజవిశ్రమంబునసుమంగలి యయ్యెన్.

ఋమావృత్తము

ననతతగములన్ నవ్యభూభృద్యతిన్
వినుతమయి ఋమావృత్త మొప్పు న్మహిన్.

శక్వరీఛందమునందు:—

లోలావృత్తము

భూతేశా! ఋసమంబుల్ పొందంగా భగగంబుల్
స్వాతంత్ర్యకీర్తిభృద్విశ్రామం బొందును లోలన్.

కమలవిలసితవృత్తము

కమలవిలసితము కలయతితోడన్
గ్రమమున నననసగగములు గూడన్.

అతిశక్వరీఛందమునందు:—

శాంతివృత్తము

ఒందుగా రజద్వయంబు లొప్పు రేఫతో జనా
నందకారి శాంతి యయ్యె నాగవిశ్రమంబుతో.

మాలతీవృత్తము

కరటివిరతి నారకాంత యాయుక్తితోడన్
ఋరిగి తిరిగి చెప్ప మాలతీవృత్త ముయ్యెన్.

ప్రభద్రకవృత్తము

రజనిచరాన్వవాయహార! రాము! రాఘువా!
నజభజరల్ ప్రభద్రకము నవ్యదిగ్యతిన్.

చంద్రరేఖావృత్తము

సారంబై చంద్రరేఖ జంచన్మరేఫల్ మయూసం
చారంబుం జెంది పొందుఁ సప్తోదయద్విశ్రమం బై.

ఆకృతిచ్ఛందమందుఁ—

విచికిల స్తబకవృత్తము

శబరవిక్రతిధర! పురహార! సవిత్రవిరతి విచికిల
స్తబకమున నిరువదిలఘువులు చన లగమొగిఁబెనఁగున్.

వికృతిచ్ఛందంబునందుఁ—

పద్మనాభవృత్తము

ఎన్నంగ నీతం డనాద్యంతుఁ డంచుం బ
రీక్షింతు రెవ్వాని వాఁ డెల్లనాఁడుఁ
నన్నేలు నా నర్మవిశ్రామ మై పద్మ
నాభం బగుఁ సప్తతంబుల్ గగంబున్.

మత్తాక్రీడితవృత్తముఁ

మత్తాక్రీడితం బఁ వృత్తం బౌఁ ద్రిదశేయతి
మయమనననననవములు.

చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము

తప్పొప్పుల పట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
3	23	సభలలన్	సభలన్
7	14	దిక్క-	దక్క
12	5	క్రిన్	క్రీన్
,,	6	డ్రే	డ్రీ
,,	20	ప్రతిష్టా	ప్రతిష్ఠా
13	8	సుప్రతిష్టా	సప్రతిష్ఠా
,,	15	సుందరి	సుందరీ
16	5	రాయమాన	రాయమాణ
31	15	బిడి	బడి
,,	24	ధీరాధారతో ం	ధీరాదారతో్
32	18	రాయమాన	రాయమాణ
34	23	సారముసఁ	సారమునఁ
35	5	కావ్యసఁసూచనా	నిత్యధీలోచనా
,,	6	నిత్యవైరోచనా	త్యాగవైరోచనా
38	18	కరాయమాన	కరాయమాణ
48	3	విషమసిస	విషమసీస
52	7	ఆటవెలది	ఆటవెలఁది
,,	21	లక్షణపుఁబోపో	లక్షణపుఁబో
55	13	కరాయమాన	కరాయమాణ
64	17	యమాన	యమాణ

6 వ పుటలోని 3 పద్యమునకుఁ దరువాత సీక్రింది పద్యమును జేర్చుకోవలయును.

క. శుభ సుఖ రుక్ క్షీయ ధన కన
క భయైశ్వర్యములఁ జేయుఁ గ్రమమునఁ గావ్య
ప్రభులకుఁ గవులకు మొదలిడ
మ భ జ స న య ర తగణములు మల్లియ రేచా !

నిఘంటువులు

	ప్రతి	రూ.	అ.
వావిళ్ళనిఘంటువు 1 భాగము (అ మొదలు ఔ వఱకు)...		10	0
శబ్దార్థచంద్రిక, శ్రీమహాకాళి సుబ్బారాయ కృత ఆంధ్రనిఘంటువు		10	0
లఘుశబ్దార్థచంద్రిక ...		6	0
Sankaranarayana's Telugu-English Dictionary, శంకరనారాయణగారి నిఘంటువు (తెనుఁగుపదములకు ఇంగ్లీషు అర్థములుగలది)		అచ్చు	
Sankaranarayana's English-Telugu Dictionary, శంకరనారాయణగారి నిఘంటువు (ఇంగ్లీషుపదములకు తెనుఁగు అర్థములుగలది) ...		15	0
English-Telugu Pocket Dictionary ఇంగ్లీషు-తెనుఁగు పాకెట్టుడిక్షనరి ...		5	0
సంస్కృతాంధ్రనిఘంటువు (సంస్కృతపదములకు తెనుగు అర్థములుగలది) ...		3	6
శ్రీవేంకటేశాంధ్రము, పద్యము ...		0	4
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబ నిఘంటువు, టీక, అకారాద్యనుక్రమణికతో ...		1	10
డిటో కాలికోబైండు ...		2	0
బాలచంద్రోదయము, ఆలఘుకౌముది ...		0	8
ఛందోదర్పణము (అనంతునిఛందము) ...		2	0
ఆనందరంగరాట్ఛందము ...		1	8
ఆంధ్రభాషాభూషణము, పద్యవ్యాకరణము ...		0	6
కవిజనసంజీవని ...		0	8
నేటికాలపుకవిత్వము ...		3	0
ప్రౌఢవ్యాకరణము ...		1	0
వెంకయ్యవ్యాకరణము ...		0	8

వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. 1.

A

		ప్ర	రూ.	ఆ.
పన్నపురీవిలాసము	...		0	8
ఆంజనేయదండకము, హనుమద్దండకము	...		0	4
ఆంధ్రభాషాభూషణము, విమర్శతో	...		0	6
ఆంధ్రనామసంగ్రహము, పద్యనిఘంటువు	...		0	3
,, టీకతో	...		0	10
,, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు, వగైరా టీకతో			2	0
ఆంధ్రభాషార్ణవము	...		1	0
కవిత్వతత్వవిచారవిమర్శనము	...		1	8
కవిరాజమనోరంజనము	...		1	4
కృష్ణదండకము	...		0	2
కృష్ణరాయవిజయము	...		0	12
కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతము)	...		0	6
డిటో గట్టుభ్రభుకృతము	...		0	10
గయోపాఖ్యానము, పద్యము, రామనామాత్యునిది	...		0	12
డిటో ద్విపద, నాదిండ్ల గోపమంత్రి	...		0	8
గద్యపద్యసంగ్రహము, జి. వే. సుబ్రహ్మణ్యశర్మగారిది.	...		0	12
,, గొత్తి సూర్యనారాయణశాస్త్రిగారిది	...		1	0
గరుడాచలము-యక్షగానము, పెద్దచ్చు	...		0	3
గీతమంజరి, చిలకమర్తి లక్ష్మీనరసింహము	...		0	4
చిన్నబసవపురాణము	...		2	8
జైమినీభారతము	...		2	8
తెనుగుసమస్యలు	...		0	3
దసరాపద్యములు	...		0	2
దశావతారచరిత్ర పద్యకావ్యము	...		4	0
ధనాభిరామము ,,	...		0	12
జేశింగురాజుకథ (జంగంకథ)	...		0	8
ధ్రువోపాఖ్యానము, సటీక	...		0	10
నలచరిత్ర, ద్విపద, క్యాలిఫోర్నియా	...		2	4
నిరంకుశోపాఖ్యానము	...		0	10

82

08036

		ప్ర	తి	1-కి	యు.
నిర్వచనోత్తరరామాయణము	...	2	0	0	
నీతిపద్యసంగ్రహము, సటీప్పణము	...	0	0	3	
నీలాసుందరీపరిణయము	...	3			
పల్నాటివీరచరిత్రము	...	1			
పంచతంత్రము, నారాయణకవిది	...	2			
పోటూ వేంకటనాథరాజకవికృతము	...	1			
ప్రభావతీప్రద్యుమ్నము	...	1			
పారిజాతాపహరణము, చిన్నసైజు	...	3			
,, సాంధ్యోకికాతాత్పర్యము	...				
పునుచరిత్ర, వావిళ్ల రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో చిన్నసైజున మేలుకాగితములమీఁద ముద్రితము		5			
భాస్కరరామాయణము	...	8			
రంగరాయచరిత్రము	...	0			
రాఘవపాండవీయము, సటీక	...	4			
రాజశేఖరవిలాసము	...	0			
రాజయోగసారము, ద్విపద	...	0			
రామరాజీయము	...	0			
రామాభ్యుదయము	...	2			
లంకావిజయము (రావణదమ్మాయము) సటీక	...	1			
వాసిష్ఠరామాయణము, ద్విపద	...	1			
షణ్మోదర్వణము (అనంతునిచందము)	...	2			
బిల్హణీయము	...	1			
రుక్మిణీకల్యాణము, సటీక	...	0			
రుక్మిణీపరిణయము	...	0			

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్
292, ఎన్‌కష్ణనీడ్, చెన్నపురి

Check List

Book Number	CPO3F 28	Date	11/5/20
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	NO		
Missing Pages	ND		
Prepared	Sandhya	Scanned	Shahina
PS		Pages	116